తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
29 అక్టోబర్ 2026
పేజీలు : 8




○అభివృద్ధిలో సిరిసిల్ల ఫస్ట్... బస్టాండ్లలో మాత్రం అవే అవస్థలు! ○పాత బస్టాండ్‌లో రెండు దశాబ్దాలుగా ప్రయాణికుల కష్టాలు.. ○కొత్త బస్టాండ్‌లోనూ సమస్యలే! నీడ కరువు.. వర్షపు నీటితో ఇబ్బందులు.. ○ ప్రమాదాలపై ప్రజల ఆందోళన

# పాలకుల నిర్లక్ష్యం ప్రయాణికుల ఇక్కట్లు

వార్తా లోపలి పేజీలో




# దట్ ఈజ్ పోలీస్..

○అంతర్రాష్ట్ర దొంగల వేటలో సదాశివనగర్ పోలీసుల సత్తా!
○రాష్ట్రాలు దాటి నిందితుల కోసం గాలింపు..
○గాంధారి ఏటీఎం చోరీ కేసు ఛేదనలో ఎస్పై పుష్పరాజ్, ○క్రైమ్ కానిస్టేబుల్ అజార్ ఫరూక్ కీలక పాత్ర
○పోలీసు సేవలో అంకితభావానికి నిదర్శనం..
○జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర చేతుల మీదుగా క్యాష్ రివార్డ్ ప్రశంసా పత్రం అందజేత
○విధి నిర్వహణలో ధైర్యసాహసాలకు ప్రశంసలు

సదాశివనగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి): నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టేది లేదు.. రాష్ట్రాల సరిహద్దులు దాటినా వెంబడించి పట్టుకుంటాం! అన్నట్లుగా గాంధారి ఏటీఎం చోరీ కేసు దర్యాప్తులో సదాశివనగర్ పోలీసులు తమదైన ముద్ర వేశారు. అంతర్రాష్ట్ర దొంగల వేటలో కీలకంగా వ్యవహరించిన సదాశివనగర్ ఎస్పై పుష్పరాజ్, క్రైమ్ కానిస్టేబుల్ అజార్ ఫరూక్ విధి నిర్వహణలో తమ అంకితభావాన్ని చాటుకున్నారు. గాంధారి ఎస్‌బీఐ ఏటీఎంలో జరిగిన రూ.25.45 లక్షల చోరీ కేసును ఛేదించే క్రమంలో కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రత్యేక బృందాలు ఐదు రాష్ట్రాల్లో గాలింపు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో సదాశివనగర్ ఎస్పై పుష్పరాజ్, క్రైమ్ కానిస్టేబుల్ అజార్ ఫరూక్ కీలక పాత్ర పోషించి, నిందితుల పట్టివేతలో తమ వంతు కృషి చేశారు. రాష్ట్రాలు దాటి సాగిన ఈ వేటలో పోలీసు బృందాల సమన్వయం, పట్టుదల, క్షేత్రస్థాయి దర్యాప్తు ప్రాధాన్యతను చాటిచెప్పాయి.

## పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయం

### విద్యార్థులు, యువత, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఉత్సాహంగా 2కె రన్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే..



సిరిసిల్ల బ్యూరో అక్టోబర్ 28 (జనం సాక్షి) ప్రజల క్షేమం కోసం రక్షణ కోసం అహర్నిశలు విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరుల త్యాగాలను సేవలను ప్రతి ఒక్కరూ స్మరించు కోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అన్నారు. పోలీసు అమరవీరులు సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కేంద్రంలో అంబేద్కర్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధన కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వార్తా లోపలి పేజీలో

## సూరమ్మ వనదేవతను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రుద్రంగి అక్టోబర్ 28 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న సూరమ్మ వనదేవత (అమ్మవారిని) రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం దర్శించుకున్నారు. ఆయన వెంట రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచి గండి నారాయణ, మండల అధ్యక్షుడు ఎర్రం గంగా నరసయ్య, మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలోని ఆధ్యాత్మిక ప్రదేశాన్ని సందర్శించారు.




## గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ ఎస్టీ కమిషన్ కృషి

### జాటోతు హుస్సేన్ నాయక్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనం సాక్షి: గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్‌సీఎస్‌టీ) అంకిత భావంతో కృషి చేస్తోందని కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు కూడా నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన సూచించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ కమిషన్ ద్వారా చర్యలు చేపట్టవచ్చనే దాని గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.బుధవారం నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, సిరికొండ మండలంలోని సర్పంచ్ తండా, గడ్డమీది తండా, కొండాపూర్, గోప్యాతండాను, నవీపేట మండలంలోని మాన్ సింగ్ తండాలను సందర్శించారు. పై ప్రాంతాల్లో గిరిజనులతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ఇంకనూ అందుబాటులోకి రావాల్సి ఉన్న మౌలిక వసతుల గురించి ఆరా తీశారు.అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి (ఐడీఓసీ) చేరుకుని ప్రధాన సమావేశ మందిరంలో వార్తా లోపలి పేజీలో

## రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జనం సాక్షి) జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా రోడ్డు భద్రతా కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశంలో నిర్ణయించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఈ సమావేశంలో ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161 జాతీయ రహదారుల వెంట ఉన్న అక్రమ ధాబాలు, ఇతర ఆక్రమణలను తొలగించాలని నిర్ణయించారు. సరైన అప్రోచ్ రోడ్డు సదుపాయం లేని ధాబాలకు కొత్తగా అనుమతులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. వార్తా లోపలి పేజీలో

○అక్రమ ధాబాల తొలగింపునకు నిర్ణయం
○ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161పై అక్రమ ధాబాల తొలగింపు
○పమాద బాధితులకు సాయం చేస్తే రూ.25 వేల ప్రోత్సాహకం



# గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ ఎస్టీ కమిషన్ కృషి: జాటోతు హుస్సేన్ నాయక్

కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యలతో కలిసి, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమం, హౌసింగ్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, రహదారులు? భవనాలు, అటవీ, రెవెన్యూ, విద్య, వ్యవసాయం, మున్సిపల్ పరిపాలన, ఎక్సైజ్, పోలీసు శాఖలకు సంబంధించిన సమస్యలపై గిరిజనులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారి సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్హులైన గిరిజనులకు జాప్యానికి తావు లేకుండా పక్కా ఇళ్లను కేటాయించాలని, విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని అన్నారు. గిరిజన మారుమూల గ్రామాల్లో, తండాల్లో ఎక్కడైనా రక్షిత మంచి నీటి వసతి లేకపోతే, జల్ జీవన్ మిషన్ కింద ప్రతిపాదనలు పంపాలని, కేంద్రం వెంటనే నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. రోడ్లు, విద్యా, వైద్యం తదితర సేవల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని సంబంధిత అధికారులకు సూచించారు. కాగా, తండాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులను సంప్రదించాలని, ప్రజావాణి వంటి ఫిర్యాదుల పరిష్కార వేదికలకు ముందుగా తమ సమస్యలను తెలియజేయాలని, పరిష్కారం లభించని పక్షంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్‌ను ఆశ్రయించవచ్చని హుస్సేన్ నాయక్ గిరిజన సంఘాల ప్రతినిధులకు సూచించారు. కమిషన్‌కు సంబంధించిన ఎన్‌సీఎస్‌టీ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందజేయవచ్చని తెలిపారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి కమిషన్ ఉచితంగా, వేగవంతమైన విధానంలో చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, చాలామందికి ఈ విషయం తెలియదని పేర్కొంటూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కల్యాణ్ రెడ్డి, డీఆర్ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## కరీంనగర్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్' ర్యాలీ & రక్తదాన శిబిరం

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 28 ( జనంసాక్షి ) :**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కరీంనగర్ జిల్లా శాఖ చైర్మన్ సంగేం లక్ష్మణరావు, వైస్ చైర్మన్ ఊటుకూరి రాధాకృష్ణారెడ్డిల నేతృత్వంలో 'నషా ముక్త్ భారత్' (మాదకద్రవ్య రహిత భారతదేశం) అవగాహన ర్యాలీ నిర్వహించారు. గీతా భవన్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు సాగిన ఈ ర్యాలీకి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం, గవర్నర్ శివప్రతాప్ శుక్లా నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం స్థానిక ఆడిటోరియంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో వైస్ చైర్మన్ ఊటుకూరి రాధాకృష్ణారెడ్డి 69వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమాల్లో వివిధ కళాశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, టీఎన్జీవో నేతలు, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, కుందారపు మహేశ్వర్, కోల అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూపతిపూర్ ప్యాక్స్ చైర్మన్ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన నిమ్మల శేఖర్ రెడ్డి



**రాయికల్ అక్టోబర్ జనం సాక్షి :** భూపతిపూర్ కేంద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన కార్యవర్గంగ నియమింపబడిన అధ్యక్షులు నిమ్మల శేఖర్ రెడ్డి మరియు డైరెక్టర్స్ రౌట్ల కిష్టయ్య,అచ్చు గంగు, మంత్రి జలంధర్,ఎల్లాల లత, కొత్తకొండ శ్రీనివాస్, ఎనుగంటి రాధ, ముద్దం రమేష్ అనుపురం రాజా గౌడ్, మాలోతు రాజు నాయక్ , అమిరి శెట్టి నరేందర్, ముంజం రాజేందర్, దంటిక రాజేశంలు బుధవారం రోజు జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సమక్షంలో ప్రమాణ స్వీకరణ చేసి బాధ్యతలు తీసుకున్నారు. నూతన పాక్స్ కార్యావర్గానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన -మహేందర్ ఉప సర్పంచ్ మూగల సంజీవ చారి, డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య,ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి,రాయికల్ ఎ ఎం సి చైర్మెన్ రవీందర్ రావు, జగిత్యాల ఎ ఎం సి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్,కోల శ్రీనివాస్, సొసైటీ కార్యదర్శి రవితేజ కంప్యూటర్ ఆపరేటర్ అన్నవేణి రంజిత్ మండల గ్రామ నాయకులు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గన్నేరువరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**బీజేపీ జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జి సంపల్లి సంపత్ రావు**

**గన్నేరువరం, అక్టోబర్ 28 (జనంసాక్షి):**
ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గన్నేరువరం మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ గన్నేరువరం మండల శాఖ అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిన జాబితాలో గన్నేరువరం మండలానికి చోటు కల్పించకపోవడం బాధాకరమన్నారు. తక్కువ వర్షపాతం కారణంగా రైతులు వ్యవసాయానికి, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే గన్నేరువరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి అర్హులైన రైతులకు ప్రభుత్వ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జి సంపెల్లి సంపత్ రావు,సీనియర్ నాయకులు కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, మండల కార్యదర్శి బూట్ల సంపత్, జగన్మోహన్,సందవేణి ప్రశాంత్, మునిగంటి లింగయ్య,తాళ్లపెల్లి పరశురాం, మునిగంటి సత్తయ్య,గూడెల్లి మల్లేశం, జీల కుమార్ యాదవ్, బోయిని అభిషేక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లిలో టీఆర్ఎస్ 'పాంచాజన్య సంకల్ప సభ'ను విజయవంతం చేయండి

**గన్నేరువరం మండల అధ్యక్షులు గువ్వా అభిషేక్ ముదిరాజ్ పిలుపు**

**గన్నేరువరం, అక్టోబర్ 28 (జనంసాక్షి):**




ఈ నెల 30వ తేదీన ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి వేదికగా నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రక్షణ సేన భారీ బహిరంగ సభ 'పాంచాజన్య సంకల్ప సభ'ను విజయవంతం చేయాలని గన్నేరువరం మండల అధ్యక్షులు గువ్వా అభిషేక్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, నియోజకవర్గ కార్యకర్తల భాగస్వామ్యంపై చర్చించారు. తెలంగాణ అజెండాను, పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సంకల్ప సభ అత్యంత ప్రతిష్టాత్మకమైనదని పేర్కొన్నారు. గన్నేరువరం మండల పరిధిలోని ప్రతి గ్రామం, వార్డు నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, టీఆర్ఎస్ సైనికులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఇంద్రవెల్లి సభ ద్వారా పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం రాబోతోందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, వేల్పుల సంపత్ యాదవ్, ఎర్రవెల్లి మహేందర్ పటేల్, ప్యాట వేణు కురుమ, నందెల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి

**ఆక్రమణల తొలగింపునకు పోలీసుల సహకారం**
జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపునకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. తొలగింపు సమయంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా, ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు.

**ప్రమాద బాధితులకు సాయం చేస్తే రూ.25 వేలు**
రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడేందుకు సహకరించే వారికి రహ్‌వీర్ పథకం కింద రూ. 25 వేల ప్రోత్సాహకం అందిస్తున్నట్లు జిల్లా రవాణా అధికారి (డీటీఓ) వివరించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు.

**ఓవర్‌లోడ్ ఆటోలపై చర్యలు**
ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకునే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు డీటీఓ తెలిపారు. ప్రయాణికుల భద్రతకు భంగం కలిగించే వాహనాలపై తనిఖీలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ, జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ), సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గన్నేరువరం మండలంలో ఎలుగుబంటి సంచారం

**- భయాందోళనలో చొక్కారావుపల్లె గ్రామస్తులు**

**గన్నేరువరం, అక్టోబర్ 28 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలం చొక్కారావుపల్లె గ్రామ శివారులోని చిట్కూరి మల్లారెడ్డి వ్యవసాయ పొలంలో బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎలుగుబంటి ప్రత్యక్షమైంది. వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లిన కుంట మల్లారెడ్డి, తిరుమల అనే రైతులకు ఎలుగుబంటి కనిపించడంతో వారు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే గ్రామంలోకి వచ్చి సర్పంచ్ కు సమాచారం అందించారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ అరికాంతం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత నెల రోజులుగా గ్రామ పరిసరాల్లో ఎలుగుబంటి సంచరిస్తుందని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం రైతుల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే గన్నేరువరం ఎస్ఐకి మరియు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందజేశామని తెలిపారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారి ఘటనా స్థలానికి చేరుకుని ఎలుగుబంటి అడుగుజాడలను గుర్తించారని తెలిపారు. మండల వ్యాప్తంగా రోజుకో గ్రామంలో ఎలుగుబంటి తిరుగుతుండటంతో రైతులు వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లేందుకు జంకుతున్నారని, ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే ఎలుగుబంటిని బోన్లో బంధించి తీసుకెళ్లి రైతులను కాపాడాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## గోవా ఫిట్నెస్ క్యాంపుకు ఎంపికైన శ్రీ కాకతీయ స్కూల్ విద్యార్థులు




**జమ్మికుంట,అక్టోబర్ 28 (జనం సాక్షి):**
స్టేట్ ఐపీఎల్ సెలక్షన్స్ కోసం హైదరాబాద్ లో ఎన్ సి ఎల్ (నేషనల్ క్రికెట్ లీగ్) మూడు రోజుల పాటు నిర్వహించిన ట్రయల్స్ లో జమ్మికుంట పట్టణంలోని శ్రీ కాకతీయ స్కూల్ కు చెందిన విద్యార్థులు ముంజాల విఘ్నేష్, మేర్ల మణికంఠ, ఆరేళ్లి అశ్విని సాయి, మియాపురం స్నేహిత్ లు ఎంపికయ్యారు. వీరు డిసెంబర్ లో గోవాలో నిర్వహించనున్న ఫిట్నెస్ క్యాంపుకు హాజరు కానున్నారు. క్రికెట్ లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులను శ్రీ కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ అవిర్నేని సుధాకర్ రావు అభినందించారు.

# బహిరంగ చర్చకు నేను సిద్ధం..

◆ "ప్రెస్ క్లబ్‌కా? రైల్వే బ్రిడ్జి కాడికా? లేక 2వ తారీఖున గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్

◆ ఎక్కడికొస్తావో తేల్చుకో": ఎమ్మెల్యే భూపతిరెడ్డికి దినేష్ పటేల్ కులచారి బహిరంగ సవాల్!



**నిజాంబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనంసాక్షి:** బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ... రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి! ఎంపీ ధర్మపురి అర్వింద్ గురించి నోటికొచ్చినట్లు పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఖబర్దార్!నీ చేతగానితనం, మీ ముఖ్యమంత్రి చేతగానితనం వల్లనే నిజామాబాద్‌లో ఖీూః (రైల్వే ఓవర్ (బ్రిడ్జి) పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి, పెండింగ్ నిధులు విడుదల చేయాలని అర్వింద్ గారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన తర్వాత రూ. 9 కోట్లు రిలీజ్ చేయాలని ఫైనాన్స్ డిపార్ట్మెంట్కు పంపిస్తే ఫైల్ ఇంకా పెండింగ్ లో ఉంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతోనే అర్వింద్ భిక్షాటన చేశారు. ఆ భిక్షాటన చేసింది కూడా మీ చేతగాని ముఖ్యమంత్రికే ఇవ్వడానికే...నీలాగా ఇటుక బట్టీల దగ్గర, మొరం క్వారీల దగ్గర, ఇసుక క్వారీల దగ్గర వసూళ్లు చేయడానికి అడుక్కుంటలేదు భూపతిరెడ్డి, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు.నువ్వు చేసిన నిరాధార ఆరోపణలపై నీ సవాల్‌ను స్వీకరిస్తున్నా. బహిరంగ చర్చకు ఎక్కడికి వస్తావో చెప్పు? ప్రెస్ క్లబ్‌కు వస్తావా లేక రైల్వే బ్రిడ్జి వద్దకే వస్తావా? కేంద్ర ప్రభుత్వం రైల్వే బ్రిడ్జి పనులను ఆపిందని రుజువు చేసే డాక్యుమెంట్లు తీసుకొనిరా.అసలు నీకు ఖీూః నిర్మాణ గురించి కనీస అవగాహనైనా ఉందా? బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాతే కింద నుండి వాహనాల వెళ్లడానికి అప్పుడు క్రింద బ్రిడ్జి నిర్మిస్తారని విషయం కూడా తేలియదు డాక్టర్ చదివిన నీ తెలివి ఎక్కడికి పోయింది?సిగ్గుండాలి భూపతిరెడ్డి ఎమ్మెల్యేగా నువ్వు చేయాల్సిన పనిని ఎంపీ అర్వింద్ గారు చేశారు. రెండుసార్లు ముఖ్యమంత్రినీ, ఆర్ అండ్ బి మంత్రిని కలిసి బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేశారు. నీకు నిధులు తెచ్చే చేతకాదు, జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్టు తెచ్చే సత్తా లేదు. రూ. 2 కోట్ల నిధులు తెచ్చి జక్రాన్‌పల్లి వద్ద పంపులు ఏర్పాటు చేస్తే ఐదు నుంచి ఆరు వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది, కనీసం ఆ పని కూడా నీ వల్ల కావడం లేదు.ఇక పసుపు బోర్డు గురించి మాట్లాడే అర్హత నీకు ఎక్కడిది? చేతనైతే కలెక్టర్ దగ్గరకు వెళ్లి, పసుపు బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాల్సిన భూమిని వెంటనే ఇప్పించు.

అర్సపల్లి రైల్వే బ్రిడ్జి 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులలే, కేవలం వెయ్యి గజాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగిస్తే బ్రిడ్జి అందుబాటులోకి వస్తుంది, ఆ కాస్త భూమి ఇవ్వడానికి కూడా చేతకావడం లేదు. నీ అవినీతి చరిత్ర మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మండల అధ్యక్షులను అడిగితే పూసగుచ్చినట్లు చెబుతారు. సొసైటీ చైర్మన్ పదవులను రూ. 15 లక్షలకు అమ్ముకున్నావని, డబ్బులిచ్చిన వారికే పార్టీ పదవులు కట్టబెడుతున్నావని మీ సొంత పార్టీ కార్యకర్తలే బహిరంగంగా చెబుతున్నారు.నీ పేరు చెప్పుకుని మీ కార్యకర్తలు ఇటుక బట్టీల దగ్గర ఒక్కో ఇటుకకు రెండు రూపాయలు, ఒక్కో మొరం లారీకి వెయ్యి రూపాయలు, ఇసుక లారీకి ఐదు వేల రూపాయలు లెక్కన వసూళ్లకు పాల్పడుతున్నారు.తెలంగాణలోని 119 మంది ఎమ్మెల్యేలలో అత్యంత చెత్త, అవినీతిమయ, వరస్ట్ శాసనసభ్యుడివి నువ్వే భూపతిరెడ్డి.నువ్వు చేసిన అవినీతిని బయటపెడతా ఇంకోసారి అరవింద్ గురించి మాట్లాడితే ఖబర్దార్

ఖీనీఎ పైన నువ్వు చేసినవన్నీ అబద్ధపు ఆరోపణలేనని క్షమాపణ చెప్పాలి, లేదా అందులో నిజం ఉంటే బహిరంగ చర్చకురా.ఈ యొక్క కార్యక్రమంలో దంపల్లి జ్యోతి, ఎర్రం సుదీర్, పద్మరెడ్డి, బొబ్బిలి వేణు, అమంద్ విజయ్ కృష్ణ, ఇప్పాకాయల కిషోర్, చింతకాయల రాజేందర్,బద్దం కిషన్, మల్లేష్ యాదవ్, పురుషోత్తం, జగదీష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్ర ఆలయ నిర్మాణానికి రూ.105116 విరాళం

### కామారెడ్డి సాందీపని విద్యాసంస్థ సీఈవో: హరిస్మరణ్ రెడ్డికి ఘన సన్మానం

**భిక్కనూరు అక్టోబర్ 28 (జనం సాక్షి):** భిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతన నిర్మాణం చేపడుతున్న శ్రీసీతారామచంద్ర ఆలయ నిర్మాణం కోసం కామారెడ్డి సాందీపని విద్యాసంస్థల ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీమతి వైష్ణవి హరిస్మరణ్ రెడ్డి బుధవారం ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.105116 విరాళంగా అందించారు. విరాళం అందజేసిన దాతను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర నాయకులు సందుగారి రవీందర్ రెడ్డి కలిసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విరాళం దాత హరిస్మరణ్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దేవాలయ నిర్మాణానికి అందించే సహకారం ఎంతో విలువైందని ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని తెలిపారు.ఈక్రమంలో చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి విరాళం అందించిన వైష్ణవి హరిస్మరణ్ రెడ్డి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శ్రీరామచంద్రుని కృపాకటాక్షాలు ఆ కుటుంబంపై ఎల్లవేళలా ఎప్పుడు ఉండాలని వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## కరీంనగర్‌లో 1 టౌన్ ముందు వాహనాల తనిఖీలు

### 100 ద్విచక్ర వాహనాలపై చర్యలు

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 28 ( జనంసాక్షి ) :** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ ట్రాఫిక్ సీఐ సంజీవ్ హెచ్చరించారు.బుధవారం కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం ఎదుట ట్రాఫిక్ సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా రహదారులపై తిరుగుతున్న సుమారు 100 ద్విచక్ర వాహనాలను నిలిపివేసి క్షుణ్ణంగా పరిశీలించారు.

**తనిఖీల వివరాలు:**

**నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు:**

సరైన నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనాలను గుర్తించి, వారికి తక్షణమే జరిమానాలు (ఫైన్లు) విధించారు.

**స్టిక్కర్లు / నిషేధిత బోర్డులు:**

నెంబర్ ప్లేట్లపై అనుమతి లేని స్టిక్కర్లు, పేర్లు, ఇతర రాతలు రాసుకున్న వాహనాలను తనిఖీ చేసి చట్టప్రకారం ఫైన్లు వేశారు.

టి.ఆర్ నంబర్ వాహనాలు: తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబర్లతో గడువు ముగిసినా తిరుగుతున్న వాహనాలను స్వాధీనం చేసుకుని, జరిమానాలు విధించారు.అనంతరం నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులందరికీ ట్రాఫిక్ సీఐ సమక్షంలో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సంజీవ్ గ మాట్లాడుతూ... "ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లు అమర్చుకోవాలి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పోలీసుల తనిఖీలకు సహకరించాలి" అని విజ్ఞప్తి చేశారు.



## యశోద హాస్పిటల్స్ అత్యాధునిక యూరాలజీ

# కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సేవలతో నిజామాబాద్ వాసులకు కొత్త భరోసా




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనం సాక్షి:** నిజామాబాద్ జిల్లా వాసులుకిడ్నీ, ప్రోస్టేట్, ఇతర యూరాలజీ సమస్యలతో పాటు కిడ్నీ మార్పిడి (ట్రాన్స్‌ప్లాంటేషన్) వంటి సంక్లిష్ట చికిత్సల కోసం నిజామాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఇప్పుడు అత్యాధునిక వైద్య సేవలు మరింత చేరువయ్యాయి. యూరాలజీ సమస్యలను నియంత్రించడంలో మరియు పేషేంట్లు త్వరగా కోలుకోవడంలో, వ్యాధిని ముందుగానే గుర్తించి, సకాలంలో చికిత్స అందించడం చాలా ముఖ్యమని హైదరాబాద్, సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ జి. మధుసూదన్ రెడ్డి వివరించారు.బుధవారం నగరంలోని యశోద హాస్పిటల్ మెడికల్ సెంటర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కిడ్నీలో రాళ్లు, ప్రోస్టేట్ గ్రంధి వాపు మరియు మూత్రనాళ సమస్యలకు సకాలంలో చికిత్స తీసుకోకపోతే, అవి రోజువారీ జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి అన్నారు. పేషేంట్ల పరిస్థితిని బట్టి లేజర్ విధానాలు మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీల వంటి ఆధునిక చికిత్సా విధానాలు వారికి మెరుగైన పరిష్కారాలను అందిస్తామన్నారు. "తీవ్రమైన నొప్పి, మూత్రంలో రక్తం పడటం, మూత్ర విసర్జనలో ఇబ్బంది, పదే పదే మూత్రం రావడం లేదా మూత్రం ధార తక్కువగా రావడం వంటి లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదిస్తే, అసలు సమస్య ఏమిటో గుర్తించి, సరైన చికిత్సను అందించడానికి వీలవుతుందని తెలిపారు.

కిడ్నీ, మూత్రాశయం మరియు ప్రోస్టేట్ క్యాన్సర్‌లతో సహా యూరోలాజికల్ క్యాన్సర్‌లను ముందుగానే గుర్తించి, వాటికి సమగ్ర చికిత్స అందించడం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. లాపరోస్కోపిక్ మరియు రోబోటిక్ సర్జరీలలో వచ్చిన అత్యాధునిక మార్పుల వల్ల, ఎంపిక చేసిన పేషేంట్లకు మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీలు చేసే అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని వీటిని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసు కోవాలన్నారు. పేషెంట్ ఆరోగ్యం, వ్యాధి స్వభావం మరియు క్యాన్సర్ ఏ దశలో ఉందనే దాని ఆధారంగా చికిత్సా విధానాలను నిర్ణయిస్తామని ఆయన పేర్కొన్నారు.చివరి దశ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పేషేంట్లకు కిడ్నీ మార్పిడి అనేది ఒక అత్యుత్తమ చికిత్స అని డాక్టర్ మధుసూదన్ రెడ్డి స్పష్టంగా తెలియజేసారు. ఈ ప్రక్రియలో కిడ్నీ దాత మరియు గ్రహీత పేషేంట్ ఇద్దరి ఆరోగ్య పరిస్థితులను క్షుణ్ణంగా వైద్యపరంగా పరిశీలించడం, వారిద్దరి మధ్య అనుకూలతను అంచనా వేయడం మరియు అవసరమైన చట్టపరమైన అనుమతులు తీసుకోవడం వంటివి ఉంటాయని ఆయన వివరించారు. కిడ్నీ లేదా మూత్ర సంబంధిత సమస్యలతో దీర్ఘకాలంగా బాధపడుతున్న నిజామాబాద్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు, సకాలంలో నిపుణుల సలహా తీసుకోవాలని మరియు హైదరాబాద్, సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ లో అందుబాటులో ఉన్న సరైన చికిత్సా విధానాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోందని , సమర్థవంతమైన నాయకత్వం మరియు బలమైన యాజమాన్యం కింద, యశోద గ్రూప్ అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా ఎదిగిందన్నారు. పేషెంట్ల అవసరాలకు అనుగుణంగా, అరుదైన క్లిష్టమైన ప్రక్రియల కోసం సైతం విప్లవాత్మక సాంకేతికతను ఉపయోగిస్తూ, యశోద గ్రూప్ ప్రతి వైద్య విభాగంలోనూ అత్యాధునిక రోగనిర్ధారణ మరియు చికిత్సా సేవలను అందిస్తోందన్నారు.

# భిక్కనూరు పి.హెచ్.సి ని రాష్ట్రస్థాయి అధికారి ఆకస్మిక తనిఖీ



**ఆరు రోజుల్లో 3,727 ఇండ్ల సందర్శన**

**14019 మందికి పరీక్షలు**

**40 మంది అనుమానితులుగా గుర్తించి**

**పి.హెచ్.సికి వైద్య పరీక్షలకు పంపించారు**

**భిక్కనూరు అక్టోబర్ 28 (జనంసాక్షి):**
భిక్కనూరు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర పర్యవేక్షణ అధికారి డాక్టర్ సుప్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సర్వే వివరాలను పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే విధానాన్ని డాక్టర్ సుప్మ కొన్ని ఇండ్లకు స్వయంగా వెళ్లి కుష్టి వ్యాధి కేసుల నిర్ధారణ ప్రచార కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 22వ తేదీ నుంచి కొనసా గుతున్న ఎల్ సిడిసి కార్యక్రమాల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ఆరు రోజు లుగా ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే వివరాలను సమీక్షించారు. ఇప్పటివరకు జరిగిన సర్వేలో 3727 ఇండ్లను సందర్శించి 14019 మందిని పరీక్షించినట్లు అధికారులు వెల్లడించారు. ఈసర్వేలో వ్యాధి అనుమానిత లక్షణాలున్న 40 మందిని గుర్తించి తదుపరి పరీక్షల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించారు. అనంతరం డాక్టర్ సుప్మ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ప్రతి ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఈసర్వేలో వారు గుర్తించిన లోపాలను సిబ్బందికి వివరించి వాటిని సరిదిద్దుకుంటూ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈక్రమంలో హైదరాబాద్ డిపిఎంఓ. శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి జిల్లా డిపిఎమ్ఓ. జీవన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ యమిమా, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, హెల్త్ నర్స్ జానకి, సూపర్వైజర్ రాజమణి, సువర్ణ ,ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు




**మన ఊరు మన భద్రతతో ప్రజలకు మరింత చేరువ..**

**నమస్తే చేపూర్ తో రాత్రి బస, ప్రజలకు చట్టాలపై అవగాహన**

**సీఐను సన్మానించిన గ్రామ సర్పంచ్ సొరంగి శాంతి కుమార్**

**ఆర్మూర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):**
మన ఊరు మన భద్రత కార్యక్రమంలో భాగంగా గ్రామాల పరిధిలో శాంతిభద్రతలు,రోడ్డు భద్రత,చట్టాలపై అవగాహన కల్పించేందుకు నమస్తే చేపూర్ పేరిట ఆర్మూర్ సీఐ చంద్రశేఖర్ రెడ్డి రాత్రి బస చేసి ప్రజలకు మరింత చేరువయ్యారు. ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సొరంగి శాంతి కుమార్ ఆధ్వర్యంలో వాడ వాడల తిరుగుతూ వారి సమస్యలు వింటూ మహిళలకు, రైతులకు చట్టాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత,గ్రామాల రక్షణకు సీసీ కెమెరాలు, సైబర్ నేరాలు, మహిళలకు రక్షణ చట్టాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన, తక్షణ సహాయ నిమిత్తం పోలీస్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్మూర్ సీఐ చంద్రశేఖర్ రెడ్డిని గ్రామ సర్పంచ్, సంఘాలు,యువత ఘనంగా సన్మానించారు. సీఐ చేపూర్ గ్రామంలో బస చేసి వినతులు, సమస్యలు విని పరిష్కరించేలా చేయడంతో గ్రామ సర్పంచ్ అభినందించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చరణ్,విడిసి పెద్ద మనుషులు,నాయకులు ఉన్నారు.




**ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వరి సాగుకు దూరంగా ఉండాలి**

**-మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ పిలుపు**

**ఇందల్వాయి అక్టోబర్ 28 జనం సాక్షి**
ఇందల్వాయి మండలంలోని రంజిత్ నాయక్ తండా, త్రియంబక్‌పేట్ గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, మినుము, పెసర, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మారుతి, రైతులు పాల్గొన్నారు.



## ఎస్టీ కమిషన్ సభ్యుడికి ఘన స్వాగతం

**-పెద్ద ఎత్తున తరలివచ్చిన గిరిజనులు**

**ఇందల్వాయి అక్టోబర్ 28 జనం సాక్షి**
ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ బుధవారం ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద బంజారా సోదరులు ఘన స్వాగతం పలికారు, అనంతరం వివాదాస్పద భూమిలో సర్వేనెంబర్ 787 లో ఎస్టీ కమిషన్ సభ్యులు భోగ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులకు పూలమాలతో ఘనంగా సత్కరించారు, బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు నిర్వహించగా మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ మోతీలాల్ నాయక్ తో పాటు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్ నాయక్, సర్పంచులు సంగీత దిలీప్ కుమార్, శిరీష్ మైపాల్ నాయక్, పత్యే రాజు నాయక్, గండి తండా సర్పంచ్ వనిత శరత్ కుమార్ నాయక్, స్టేషన్ తండా సర్పంచ్ తో పాటు నడిపల్లి మాజీ ఎంపీటీసీ విట్టల్ నాయక్, డొన్కల్ మాజీ ఎంపీటీసీ జమున పరశురాం నాయక్, నల్లవెల్లి మాజీ సర్పంచ్ రాములు నాయక్, రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**రోడ్డు ప్రమాదంలో 65 ఏళ్ల వృద్ధుడు మృతి**

**బుర్గుల్ శివారులో ఘటన.. బాన్సువాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**నిజాంసాగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):**



కామారెడ్డి జిల్లా బుర్గుల్ గ్రామ శివారులోని జాతీయ రహదారి 765డీపై జరిగిన ప్రమాదంలో 65 ఏళ్ల వృద్ధుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. లింగంపేట మండలం మంబాజీపేట గ్రామానికి చెందిన వడ్ల రాములు (65), తండ్రి బాలరాజ్, మంగళవారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో బుర్గుల్ గ్రామ శివారులో రోడ్డుపై ప్రమాదవశాత్తు కిందపడటంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే స్పందించిన బుర్గుల్ గ్రామస్తులు అంబులెన్స్‌కు సమాచారం అందించి, పోలీసుల సహాయంతో రాములును బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న మృతుడి భార్య బాలమణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

**సంత్ నిరంకారీ 79 వ వార్షిక ఆధ్యాత్మిక మహాసభల్లో భీంగల్ పట్టణ వాసులు**



భీంగల్ అక్టోబర్ 28 జనం సాక్షి: సంత్ నిరంకారీ 79 వ వార్షిక ఆధ్యాత్మిక మహాసభలు వరంగల్ పట్టణంలో 3 రోజులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇట్టి ఆధ్యాత్మిక మహాసభలకు భీంగల్ పట్టణానికి చెందిన నిరంకారీ భక్తులు ఎన్.జి. సాయన్న, మందం భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక మేల్కొలుపు అనే ముఖ్య ఉద్దేశ్యంతో ఇట్టి మహాసభలను నిర్వహించారు. కేవలం సత్సంగాలకే పరిమితం కాకుండా, ప్రతిక్షణం భగవంతుని స్మరిస్తూ ప్రేమ, కరుణ, వినమ్రతలతో జీవించడమే నిజమైన మేల్కొలుపు అని ప్రబోధించారని సాయన్న భూమేశ్వర్ తెలిపారు. వేలాదిమంది నిరంకారీ సేవకులు క్రమశిక్షణ, సేవా తత్పరతను చాటుతూ నిర్వహించిన భారీ సేవాదళ్ ర్యాలీ ఈ సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశ విదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలివచ్చి గురువందన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. నిరంకారీ భక్తులు సాయన్న, భూమేశ్వర్ మాట్లాడుతూ ఇట్టి ఆధ్యాత్మిక మహాసభలలో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నాము అని అన్నారు.

# మల్లూరు పీఏసీఎస్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**వడ్డేపల్లి, జక్కాపూర్, మల్లూరు తండాలో కొనుగోళ్లకు శ్రీకారం.. రైతులకు స్థానికంగానే విక్రయ సౌకర్యం**

**నిజాంసాగర్, అక్టోబర్ 28:**
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) పరిధిలో రైతుల సౌకర్యార్థం వడ్డేపల్లి, జక్కాపూర్, మల్లూరు తండా గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లూరు పీఏసీఎస్ చైర్మన్ భుజంగారి వినోద వెంకట్రామిరెడ్డి, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ పాల్గొని కొనుగోళ్లకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతులకు తమ పంటను విక్రయించేందుకు గ్రామాల సమీపంలోనే సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని నిబంధనలకు అనుగుణంగా సిద్ధం చేసుకొని కేంద్రాలకు తీసుకురావాలని, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజా పండరి, మల్లూరు పీఏసీఎస్ సీఈవో సాయిలు, మల్లూరు తండా సర్పంచ్ నారాయణ, మైసయ్యతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సిరికొండ ఆదర్శ పాఠశాలకు ప్రథమ బహుమతి

## రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

**సిరికొండ, అక్టోబర్ 28 జనం సాక్షి:** నిజామాబాద్ జిల్లా స్థాయిలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల అంతర్ పాఠశాలల కబడ్డీ పోటీల్లో సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. బాలుర విభాగంలో ప్రథమ బహుమతి సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకురాగా, మరో ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 27, 28 తేదీల్లో నిజామాబాద్‌లోని డీఎస్ఏ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో మొత్తం 28 జట్లు పాల్గొన్నాయి. బాలుర విభాగంలో ఫైనల్‌కు చేరుకున్న సిరికొండ ఆదర్శ పాఠశాల జట్టు, ఆర్మూర్ జూనియర్ కళాశాల జట్టుతో తలపడి విజయం సాధించింది. దీంతో సిరికొండ విద్యార్థులు ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. బాలికల విభాగంలోనూ సిరికొండ జట్టు ప్రీ ఫైనల్ వరకు చేరుకుని ప్రతిభ కనబరిచింది.



**రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు ఎంపిక**

సిరికొండ ఆదర్శ పాఠశాలకు చెందిన జి. రక్షిత్, వి. రవితేజ బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో ఎం. రాఘవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. ఎంపికైన విద్యార్థులు వచ్చే నెల 5, 6 తేదీల్లో గాంధీపేట మండలంలోని తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, పీడీలు నక్క కిషన్, శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదలతోపాటు జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఉప్పర్ షేర్వాని అందర్ పారేశాని

**బాల్కొండ 28 అక్టోబర్ ( జనం సాక్షి)** నిజామాబాదు జిల్లా బాల్కొండ లో నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీ తీరు "ఉప్పర్ షేర్వాని అందర్ పారేశాని " లా ఉందని స్థానిక ప్రజలు పౌరులు వాపో తున్నారు. సర్పంచ్ ఉపసర్పంచ్ ఏక పక్ష నిర్ణయాలు పంచాయతీ నిధుల ఖర్చు వ్యవహర తీరును ప్రశ్నిస్తూ (03) యువకులు సమాచార చట్టం పరిధిలో గత (09) నెలల ఆదాయ ఖర్చుల వివరాలు కావాలని ప్రశ్నిస్తుండటంతో ప్రజల నుండి హర్షనీ వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మురికి కలువలు శుభ్రం చేసారని ఆ తర్వాత గ్రామ పారిశుధ్యం గురించి పట్టించు కోవడం లేదని రోడ్లు మురికి కాలువలు అద్వానంగా ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామ పరిశుధ్యం పేరుతో గ్రామ పంచాయతీ సభ్యులకు తెలియకుండా వీదుల్లో అక్కడ అక్కడ అలుకు చల్లి నట్లు " గ వీదుల్లో మొరం పోసి సర్పంచ్ ఉప సర్పంచ్ ఇండ్ల వెనుక మొరం పోసి ఎన్ని లక్షలు డ్రా చేసారో అని గ్రామ పంచాయతీ అభ్యులు ఆరోపిస్తున్నారు. తేదీ 22 -10-2026 బతుకమ్మ ఉత్సవాలు స్కూల్లో గ్రౌండ్ లో సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి త పంచాయతి సభ్యుల్లో కేవలం (02) సభ్యులతో కలసి బతుకమ్మ ఉత్సవాలు ఏర్పాటు చేసారు,స్కూల్ గ్రౌండ్ లో ఆడిన ఒక్కో బతుకమ్మ గ్రూపు లోని ఒక్క మహిళకు రూ,, 200/- చెల్లించారు ఈ డబ్బులు ఎవరివి ? గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పైగా బతుకమ్మ ఉత్సవాలు స్కూల్లో గ్రౌండ్ లో ఏర్పాటు చేస్తే ఊర్లోని చాలా మంది మహిళా గ్రూపుల వారు స్కూల్లో గ్రౌండ్ కు రాకుండా దేశ స్వాతంత్రనీ పూర్వం నుండి ప్రతి సంవత్సరనీ బాల్కొండ, ఊరిలోని " బజార్ కూడలీ " వద్దకు కొన్ని బృందాలు అలాగే చెరువు వద్ద మైదానానికి కొన్ని బృందాలు చేరుకొని బతుకమ్మ ఉత్సవాలు చేసుకున్నారని ఊరి ప్రజలు వాదిస్తున్నారు. బతుకమ్మ ఉత్సవాల పేరుతో గ్రామ పంచాయతీ నిధుల నుండి ఎన్ని లక్షలు ఖర్చు చేసారో తెలపాలని ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు.



**పాత గేట్ కు కలరా ?**



గ్రామ పంచాయతి ఎన్నికలు కాగానే పూర్వం నుండి ఉన్న ప్రధాన ఐరన్ గేట్ కు కలర్ పూసి కొత్త గేట్ కొన్నట్లు రికార్డు ఎలా చేసారని స్థానిక ప్రజలు పౌరులు సీనియర్ సిటిజన్స్ యువకులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా బాల్కొండ గ్రామ పంచాయతీ తీరు " ఉప్పర్ షేర్వాని అందర్ పారేశాని " లా ఉందని ప్రజానీకం నవ్వు కుంటున్నారు.

**ఉప్పర్ షేర్వాని అందర్ పారేశాని**

**తలుపులు మూసి సమావేశమా**

గ్రామ పంచాయయతి సమావేశం మంగళవారం ఉదయం సమావేశపు హాలు తలుపులు మూసి సమావేశం ఎందుకు ఏర్పాటు చేసారనిగ్రామంలో మొరం, స్కూల్ గ్రౌండ్ లో బ్రతుకమ్మ ఉచ్చవాలు ఎవరిని అడిగి నిర్వహించారని అనేక మంది సభ్యులు సర్పంచ్, ఉప సర్పంచ్ ను నిలదీశారని తెలుస్తుంది.

**బాల్కొండ ఏమైనా తీవ్ర వాద కేంద్రమా ?**

గ్రామ పంచాయతీ సమావేశం హాలు ముందు గ్రామ పంచాయతీ సిబ్బందితో కాపలాగా ఎందుకు ఉంచారని బాల్కొండ ఏమైనా తీవ్ర వాద కేంద్రమా ? అని ప్రజలు పౌరులు ప్రశ్నిస్తున్నారు.

## బాల్కొండలో సర్పంచ్ ఉపసర్పంచ్ వినాయకనగర్లో కబ్జాభూమిలో భవనం అక్రమ నిర్మాణంపై గ్రామస్థుల ఆవేదన

### విచారణ జరిపి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి

బాల్కొండ **అక్టోబర్ 28 (జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని వినాయక్ నగర్ ప్రాంతంలో సర్పంచ్ గండ్ల రాజేష్, ఉప సర్పంచ్ రాజేందర్లపై భూఆక్రమణ, నిర్మాణాలపై గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో చాలా సంవత్సరాల క్రితం వినాయక్ నగర్ ప్రాంతంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయించారని, ఆ ప్రాంతంలో మిగిలి ఉన్న భూమిని సర్పంచ్ ఉపసర్పంచ్ ఆక్రమించి, ఇతర గ్రామానికి చెందిన వ్యక్తులకు బినామి పేర్లతో టనీఇబీఎవనిబిబ సృష్టించి విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో సర్పంచ్ గాన్ల రాజేష్, ఉపసర్పంచ్ గాన్ల రాజేందర్ పాత్రపై కూడా గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నకిలీ పత్రాలు సృష్టించి భూమి విక్రయాలు జరిపినట్లు వారు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై అధికారులు రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని కోరుతున్నారు. అంతేకాకుండా, సదరు స్థలంలో ప్రధాన రహదారిని ఆక్రమించే విధంగా భవన నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణం వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన రహదారి స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని గ్రామస్థులు గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై తగిన న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు వెల్లడించారు. గ్రామస్థుల ప్రధాన డిమాండ్ ఏమిటంటే, సంబంధిత భూమి రికార్డులను పరిశీలించి, భూఆక్రమణ మరియు నకిలీ పత్రాల ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. అక్రమ నిర్మాణాన్ని తొలగించి ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఇది వ్యక్తిగత కక్షలకు సంబంధించిన అంశం కాదని, గ్రామ ప్రజల ప్రయోజనాలు, ప్రజా రహదారి పరిరక్షణకు సంబంధించిన విషయమని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి న్యాయబద్ధమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





## పారిశుద్ధ్య పనుల పరిశీలన

### క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి: ఎంపీఓ

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 28 (జనంసాక్షి):** క్రమం తప్పకుండా మురికి కాలువలను శుభ్రం చేయాలని ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం పెద్ద కొడప్గల్ గ్రామంలో నిర్వహి స్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని, చెత్తాచెదారం బహిరంగ ప్రదేశాలలో వేయవద్దని గ్రామస్తులకు సూచించారు. డ్రైనేజీలు సక్రమంగా ఉండేలా చూడటంతో పాటు, చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీత, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**విద్యార్థులకు డీఎస్పీ మధుసూధన్ సూచన..**

**మోసానికి గురైతే 1930కు ఫోన్ చేయాలి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28(జనం సాక్షి)** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి డీఎస్పీ మధుసూధన్ సూచించారు. జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసోత్సవంలో భాగంగా బుధవారం కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా పోలీస్ శాఖ, సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'ఆగండి.. ఆలోచించండి.. నిర్ధారించుకోండి' అనే నినాదంతో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, రుణ యాప్‌లు, ఆన్‌లైన్ షాపింగ్, ఫోన్ కాల్స్, సందేశాల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఏఐ సాంకేతికతతో రూపొందించే డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ ఆడియోలను నమ్మే ముందు వాటి నిజానిజాలను నిర్ధారించుకోవాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను తెరవకూడదని, ఓటీపీ, పిన్, సీవీవీ, బ్యాంకు



ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరికీ వెల్లడించవద్దని స్పష్టం చేశారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయనే ఆశ చూపే సందేశాలను నమ్మి డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, అవగాహన పోస్టర్ల ద్వారా వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల నివారణలో విద్యార్థులు భాగస్వాములై తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని డీఎస్పీ కోరారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని, లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. త్వరగా ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన డబ్బును నిలిపివేసే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం విద్యార్థులతో సైబర్ నేరాల నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీధర్, సైబర్ క్రైమ్ ఎస్ఐ నరేశ్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 300 మంది విద్యార్థులు అవగాహన పొందారు.

# ఈ-వ్యర్థాలతో జీవవైవిధ్యానికి ముప్పు

## సత్యశోధక్ పాఠశాలలో ఈ-వ్యర్థాల నిర్వహణపై అవగాహన

**సిరికొండ, అక్టోబర్ 28 జనం సాక్షి:** ఈ-వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేయడం వల్ల పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యం, జీవవైవిధ్యానికి ముప్పు వాటిల్లుతుందని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ఈ-వ్యర్థాల సురక్షిత నిర్వహణ ఆవశ్యకతను తెలియజేసేందుకు బుధవారం పాఠశాలలో అవగాహన, ఈ-వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ-వ్యర్థాల బాధ్యతాయుత నిర్వహణపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు తమ ఇళ్ల నుంచి తీసుకువచ్చిన పాత మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, వైర్లు, స్విచ్‌లు తదితర వినియోగంలో లేని ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించారు. ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, ఈ-వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించకపోతే నేల, నీరు, గాలి కలుషితమవుతాయని, తద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉందని వివరించారు. ఎలక్ట్రానిక్ పరికరాలను అవసరమైనప్పుడే కొనుగోలు చేయాలని, పాత పరికరాలు పాడైతే మరమ్మతులు చేయించి తిరిగి వినియోగించాలని సూచించారు. పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను సాధారణ చెత్తలో కలపకుండా, అధీకృత ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రాలకు అందించాలని తెలిపారు. ఈ-వ్యర్థాల నిర్వహణ అనేది ఒక్కరోజుకే పరిమితమైన కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో పర్యావరణహిత అలవాట్లను పాటించాలని పిలుపునిచ్చారు. అనవసరమైన కొనుగోళ్లను తగ్గించడం, వస్తువులను పునర్వినియోగం చేయడం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయడం వంటి చర్యలతో పర్యావరణానికి కలిగే నష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, వనరుల పొదుపు, పునర్వినియోగం, ఈ-వ్యర్థాల సురక్షిత నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కబడ్డీలో సిరికొండ విద్యార్థుల సత్తా

## ప్రథమ బహుమతితో పాటు ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**సిరికొండ, అక్టోబర్ 28 జనంసాక్షి:** పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. బాలుర విభాగంలో ప్రథమ బహుమతి సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అదే విధంగా పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై తమ ప్రతిభను చాటుకున్నారు. బాలుర విభాగంలో జి. రక్షిత్, వి. రవితేజ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా, బాలికల విభాగంలో ఎం. రాఘవి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఎంపికైన విద్యార్థులు వచ్చే నెల 5, 6 తేదీల్లో గాంధీపేట్ మండలంలోని తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదలతో పాటు జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నిజామాబాద్‌లో 'నషా ముక్త్ భారత్ అభియాన్' ర్యాలీ

## 900 మంది విద్యార్థుల భాగస్వామ్యం




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనం సాక్షి :** మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా యువతలో చైతన్యం తీసుకు రావాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ రాజాగౌడ్ పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉదయం 9:40 గంటలకు నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ రాజాగౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు కొనసాగిన ఈ ర్యాలీలో సుమారు 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో విద్యార్థులతో గవర్నర్ వర్చువల్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకత, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, విద్యపై దృష్టి సారించి, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సందేశమిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబ వ్యవస్థపై, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా విద్యాశాఖాధికారి సాయ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సౌందర్య, మండల విద్యాశాఖాధికారి సాయ రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విశాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పోతంకర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీను నాయక్, కోశాధికారి కెంపుల నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెస్సు అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, జూనియర్ రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కొరకు ఉద్యమించిన విద్యార్తులు




**బాల్కొండ న్యూస్ 28 అక్టోబర్ (జనంసాక్షి)** నిజామాబాదు జిల్లా బాల్కొండ లోని షాంభవి విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కొరకు ఉద్యమించారు. దేశ వ్యాప్తంగా వ్యాప్తంగా ఈరోజు పాఠశాలల్లో ఈ వేస్ట్ కలెక్షన్స్ భాగంగా శాంభవి హై స్కూల్ బాల్కొండ లో కార్యక్రమాన్ని చేయడం జరిగింది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో చేపట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఏకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ భాగంగా స్పెషల్ క్యాంపెయిన్ 6 పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి నుండి ప్రమాదకరం కానీ ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వ్యర్థ పరికరం లేదా వస్తువును తమ తల్లిదండ్రుల అనుమతితో పాఠశాలకు తీసుకుని వచ్చి ఉదయము ప్రార్థనా సమయములో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయవంతంగా ప్రదర్శన చేయడం జరిగింది. విద్యార్థులకు వ్యర్థాల వర్గీకరణ, పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ ఉద్దేశ్యముతో, పర్యావరణ పరిరక్షణకై అవగాహన కల్పించాలని విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు ఈ వేస్ట్ సేకరణ కార్యక్రమం సమాచారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు రకాల డబ్బాలను పెట్టడం జరిగింది అవి గ్రీన్ తడి వ్యర్థాల కోసం, పొడివ్యర్థాల కోసం బ్లూ డబ్బాను అదేవిధంగా వైద్య, శానిటరీ వ్యర్థాల కోసం రెడ్ డబ్బాను, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వస్తువులు వ్యర్థాల కోసం ప్రత్యేకంగా బ్లాక్ కలర్ డబ్బాను ఉపయోగించి విద్యార్థులకు సంబంధిత వ్యర్థాలను అదే డబ్బాలో వేసే విధంగా విద్యార్థులకు అవగాహనతో పాటు కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మధుసూదన్ రాజు బోట్ల, కరస్పాండెంట్ రవీన్ ప్రసాద్, ప్రిన్సిపల్ ఇంద్రాణి వైస్ ప్రిన్సిపాల్ మంజుల, సైన్స్ టీచర్స్ కృష్ణ దాస్, కిరణ్ కుమార్ సౌమ్య, అక్షయ మరియు ఉపాధ్యాయ బృందము పిల్లలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది చేయడం జరిగింది.

# కొండాపూర్ భూ వివాదంపై జాతీయ ఎస్టీ కమిషన్ సీరియస్!

- సమస్యను త్వరగా పరిష్కరించి గిరిజనులకు న్యాయం చేయాలి
- అధికారులకు కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ ఆదేశాలు



**సిరికొండ, అక్టోబర్ 28 జనంసాక్షి:** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో నెలకొన్న భూ వివాదంపై జాతీయ ఎస్టీ కమిషన్ సీరియస్‌గా స్పందించింది. బుధవారం గ్రామాన్ని సందర్శించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ వివాదానికి సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి గిరిజనులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ, ఆర్డీవోతో పాటు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

**గిరిజనుల సమస్యల పరిష్కారానికి కమిషన్ అండ**

ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. జాతీయ ఎస్టీ కమిషన్‌కు చట్టబద్ధమైన అధికారాలు ఉన్నాయని, గిరిజనులు తమ సమస్యల పరిష్కారం కోసం కమిషన్‌ను ఆశ్రయించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, రోడ్లు తదితర సమస్యలపై సంబంధిత కమిషన్లకు తమ పేరు, గ్రామం, ఫోన్ నంబర్‌తో పాటు సమస్య వివరాలను యాప్ ద్వారా పంపిస్తే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అవసరమైతే సంబంధిత అధికారులను ఢిల్లీకి పిలిపించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగినా పరిష్కారం కాని సమస్యల పరిష్కారానికి కమిషన్ కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.

**జెండా, గద్దెను ముట్టుకోవద్దు**

కొండాపూర్‌లో భూ వివాదానికి సంబంధించి ఏర్పాటు చేసిన జెండా, గద్దెను ఎవరూ ముట్టుకోవద్దని అధికారులకు కమిషన్ సభ్యుడు స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై సస్పెన్షన్ చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ వివాదం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బంజారా గిరిజనుల్లో స్పందనకు దారితీసే అవకాశం ఉందని పేర్కొంటూ, సమస్య తీవ్రతను ఏసీపీ, ఆర్డీవోలకు వివరించారు. వివాదాన్ని త్వరగా పరిష్కరించి గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మూడు తండాలకు చెందిన సర్పంచులు, గ్రామస్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకెళ్లారు.

# పేదల భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

◆అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి ◆నవంబర్ 2న ఛలో సబ్ కలెక్టర్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

◆అఖిలభారత ఐక్య రైతు సంఘంరాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బి. దేవరాం పిలుపు



**భీమ్‌గల్, అక్టోబర్ 28 జనంసాక్షి:** పేద ప్రజల భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి, వారికి భూములపై హక్కులు కల్పించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐకెఎంఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలందరికీ ఎలాంటి జాప్యం లేకుండా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం నవంబర్ 2న నిర్వహించనున్న ఛలో సబ్ కలెక్టర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బి. దేవరాం పిలుపు నిచ్చారు.బుధవారం భీమ్‌గల్ మండలంలోని తాళ్లపల్లి చౌరస్తాలో ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల సమావేశంలో వి. ప్రభాకర్ మాట్లాడుతూ, పేదలు సాగు చేసుకుంటున్న, నివాసం ఉంటున్న భూములను 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. భూములపై హక్కులు లేకపోవడంతో వాటిని విక్రయించుకోలేక, ఇతర అవసరాలకు వినియోగించుకోలేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. పేదల భూముల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి**

2006 అటవీ హక్కుల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయకుండా, గిరిజనులు, ఇతర అర్హులైన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకపోవడం అన్యాయమని ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం కల్పించిన భూముల్లో ట్రాక్టర్లతో భూమిని చదును చేయకుండా నాగళ్లతోనే వ్యవసాయం చేయాలని అటవీశాఖ అధికారులు నిబంధనలు విధిస్తున్నారని విమర్శించారు. గిరిజనులపై కేసులు నమోదు చేస్తున్న అధికారుల తీరుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి**

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేసి, వారి సొంత ఇంటి కలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదల భూముల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయడంతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించాలని అన్నారు.

**రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్లు తీసుకోవడం**

**అప్రజాస్వామికం**

రబీ సీజన్ కోసం విత్తనాలు కొనుగోలు చేసేందుకు వెళ్తున్న రైతుల నుంచి వ్యాపారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు) సెల్ఫ్ డిక్లరేషన్లపై సంతకాలు తీసుకుంటున్నారని ప్రభాకర్ ఆరోపించారు. వరి పంట సాగు చేస్తే తమది బాధ్యత కాదని, విద్యుత్ కొరత ఏర్పడినా తమను ప్రశ్నించవద్దని రాయించుకుని సంతకాలు తీసుకోవడం అప్రజాస్వామికమని విమర్శించారు. ఇటువంటి విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**నవంబర్ 2న ఛలో సబ్ కలెక్టర్‌ను విజయవంతం చేయాలి**

పేదల భూములపై హక్కులు, 22-ఏ నిషేధిత జాబితా నుంచి భూముల తొలగింపు, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అటవీ హక్కుల చట్టం అమలు, రైతుల సమస్యల పరిష్కారం తదితర డిమాండ్ల సాధన కోసం నవంబర్ 2న నిర్వహించే ఛలో సబ్ కలెక్టర్ కార్యక్రమంలో రైతులు, పేదలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మండల కార్యదర్శి కె. రాజేశ్వర్ మాట్లాడారు. ఏఐకెఎంఎస్ ఆర్మూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రిక్క దామోదర్, డివిజన్ ఉపాధ్యక్షులు జి. నడ్పి నర్సయ్య, డివిజన్ నాయకులు ఎం. శ్రావణ్, బి. మోహన్, మండల నాయకులు అంబిక గంగాధర్, ఎస్. ధర్మపురి, జి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాగత కార్యక్రమం



**గాంధారి జనంసాక్షి :** ప్రభుత్వ జూనియర్ కళాశాల గాంధారిలో బుధవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా స్వాగత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలతో తమ ప్రతిభను చాటుతూ అందరినీ అలరించారు. ఉత్సాహభరిత వాతావరణంలో వెల్కమ్ పార్టీ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గద్దం గంగారాం మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థి దశ ఎంతో విలువైనదని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడికను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ స్వాగత కార్యక్రమం ప్రథమ సంవత్సరం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఈ వేడుక దోహదపడింది. కార్యక్రమంలో లెక్చరర్లు వెంకట స్వామి, రాజగోపాల్, లక్ష్మణ్, రమేష్,శ్రీధర్, రమేష్, జెట్టి విజయ కుమార్, సంభాజీ, నాన్ టీచింగ్ సిబ్బంది ఆరిఫ్, రాము,రియాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




## అనుమతి లేకుండా దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు ఎస్సై సిహెచ్ తిరుపతి



**భీంగల్ అక్టోబర్ 28 జనం సాక్షి:** దీపావళి పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు తప్పనిసరిగా సంబంధిత డివిజనల్ స్థాయి పోలీస్ అధికారుల నుంచి అనుమతి పొందాలని ఎస్సై సీ హెచ్. తిరుపతి స్పష్టం చేశారు. దుకాణాల ఏర్పాటుకు ఆసక్తి ఉన్నవారు సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలని సూచించారు.

**అనుమతి లేకుండా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు**

సంబంధిత పోలీస్ అధికారుల అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేస్తే ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్?1884, సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు.

**దుకాణాదారులు పాటించాల్సిన నిబంధనలు**

టపాకాయల దుకాణాలను అనుమతించిన ఖాళీ ప్రదేశాల్లోనే ఏర్పాటు చేయాలి. సంబంధిత స్థలానికి అవసరమైన నిరభ్యంతర ధ్రువపత్రం (ఎన్‌ఓసీ) సమర్పించాలి.ఒక క్లస్టర్‌లో 50 దుకాణాలకు మించి ఏర్పాటు చేయరాదు.జనసమ్మర్దం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేయకూడదు.కళ్యాణ మండపాలు, సమావేశ కేంద్రాల్లో టపాకాయల దుకాణాల ఏర్పాటుకు అనుమతి లేదు.అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి.పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను సంబంధిత ఏసీపీ కార్యాలయంలో సమర్పించాలి.దీపావళి పండుగను ప్రజలందరూ సురక్షితంగా జరుపుకునేలా వ్యాపారులు నిబంధనలు పాటించాలని పోలీస్ శాఖ సూచించింది.

# టొబాకో ఫ్రీ యువతే మన అందరి లక్ష్యం

**నిజాంబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనం సాక్షి:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని జీవనశైలి వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం లో భాగంగా బుధవారం టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 4.0 అవగాహన ర్యాలీ ని నిజామాబాద్ నగరంలోని దుబ్బా ప్రాంతంలో గల ప్రభుత్వ గిరిరాజు కళాశాల విద్యార్థులు మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా ర్యాలీని కళాశాల నుండి నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి మరియు పిఓఎన్సిడి డాక్టర్ వెంకన్న, డాక్టర్ రవితేజ తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే నష్టాలపై నినాదాలు చేయడం జరిగింది. ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులను వీడండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి, ఓ యువత మేలుకో మత్తు పదార్థాలను మానుకో, పాన్ పరాగ్ గుట్కా నిషేధించండి ఆరోగ్యాన్ని కాపాడండి, సే నోటు డ్రగ్స్, సే యస్ టు లైఫ్ లాంటి నినాదాలతో దుబ్బా వీధుల గుండా ర్యాలీ నిర్వహించి తిరిగి కళాశాల సమావేశ మందిరానికి చేరుకోవడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ గారు విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టొబాకో ఉత్పత్తులు వాడకం ద్వారా శారీరక ,మానసిక దౌర్బల్యం ఏర్పడి నోటి క్యాన్సరు, ఊపిరితిత్తుల క్యాన్సరు, మానసిక రుగ్మతలు, గుండె జబ్బులు మొదలగు వ్యాధులు సంభవిస్తాయన్నారు. యాక్టివ్ స్మోకర్స్ ప్యాసివ్ స్మోకర్స్ ఇద్దరికీ ఒకే విధంగా వ్యాధులు వస్తాయని, కళాశాల ప్రాంగణం నుండి 100 మీటర్ల లోపు ఎటువంటి టొబాకో ఉత్పత్తులను సిగరెట్ బీడీ పంపరా గుట్కాలను అమ్మ రాదని 18 సంవత్సరాలలోపు పిల్లలకి అసలు అమ్మ రాదని వారి చేత అమ్మించరాదని అన్నారు లేనిచో పొగాకు నియంత్రణ చట్టం అనుసరించు అమ్మిన వారికి 200 రూపాయలు జరిమానా విధించబడుతుందని గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసవ్వడం వల్ల వారి యొక్క కెరియర్ మరియు వారి యొక్క లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారని, మత్తు పదార్థాలకు బానిసైన వారికోసం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డి అడిక్షన్ సెంటర్ ఉన్నదని దానిని ఉపయోగించుకొని మత్తు పదార్థాలకు బానిసైన యువతను అందులో చేర్పించి లబ్ది పొందాలన్నారు. మానసిక రుగ్మతలకి మత్తు పదార్థాలకు బానిసైనవారికి కౌన్సిలింగ్ మరియు చికిత్స అందించుట కొరకై ప్రభుత్వ ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నంబర్ అయినా 14416 ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిఓఎన్సిడి డాక్టర్ వెంకన్న, డాక్టర్ రవితేజ, డాక్టర్ నవ్య,డిప్యూటీ డెమో దుర్గారావు, డిహెచ్ఇ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకటరమణ, నాగజ్యోతి, సుధాకర్ రావు, దస్తప్ప,సిహెచ్ఓ నాగరాజు,హెచ్ ఈ ఓ గోవర్ధన్ దుబ్బ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆశా కార్యకర్తలు సిబ్బంది, గిరిరాజు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు

## యుగేశ్వరి, శరత్ చంద్రలకు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం

**సిరికొండ అక్టోబర్ 28 (జనంసాక్షి ):** సత్యశోధక్ పాఠశాలకు చెందిన అగ్గారం యుగేశ్వరి, గ్యామ శరత్ చంద్ర జాతీయ స్థాయి మినీ సబ్ జూనియర్ అండర్-13 సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.ఈ నెల 29 నుంచి 31 వరకు మహారాష్ట్రలోని కోపర్‌గావ్‌లోని సంజీవని యూనివర్సిటీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు.సత్యశోధక్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఈ ఇద్దరు విద్యార్థులు ఇటీవల నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తొర్లికొండ క్రీడా మైదానంలో నిర్వహించిన అండర్-13 బాలికల సాఫ్ట్ బాల్ అంతర్ జిల్లా పోటీల్లో అగ్గారం యుగేశ్వరి, అదేవిధంగా హనుమకొండలోని ఎల్బీ కళాశాల మైదానంలో నిర్వహించిన బాలుర అంతర్ జిల్లా సాఫ్ట్ బాల్ పోటీల్లో గ్యామ శరత్ చంద్ర 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి మినీ సబ్ జూనియర్ పోటీలలో నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున పాల్గొని తమ ప్రతిభా నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు అగ్గారం యుగేశ్వరి, గ్యామ శరత్ చంద్రలకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీలలో క్రీడాస్ఫూర్తితో రాణించాలని కోరారు. గ్రామీణ విద్యార్థులు క్రీడారంగంలో ప్రతిభను చాటుతూ ఉన్నత స్థాయికి ఎదగడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, అనికేత్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# శాస్త్రీయ పద్ధతులతో సాగు చేపట్టాలి

## పొలంబడి కార్యక్రమంలో రైతులకు సూచించిన వ్యవసాయ అధికారులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జనం సాక్షి)** కామారెడ్డి మండలం అడ్లూర్ క్లస్టర్ పరిధిలోని టేక్రియాల్ గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, మెరుగైన పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ సాగు చేపట్టాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఏఏటీ కేంద్రం శాస్త్రవేత్త రేవంత్, సహాయ వ్యవసాయ సంచాలకులు కె. అపర్ణ, స్థానిక కౌన్సిలర్ కొత్తపల్లి లలిత చిట్టిబాబు, మండల వ్యవసాయ అధికారి ఎం. పవన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్. దేవేంద్రతో పాటు రైతులు, రాములు పటేల్, చిన్న గంగారం, సందీప్, బాలరాజు, స్వామి, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దీపావళి టపాకాయల దుకాణాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనంసాక్షి:** దీపావళి పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఇందుకోసం సంబంధిత ఏసీపీ కార్యాలయంలో పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును సమర్పించి అనుమతి తీసుకోవాలని సీపీ తెలిపారు.అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేస్తే ఎక్స్‌ప్లోజివ్స్ చట్టం?1884, సంబంధిత నిబంధనలు, సవరణల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అనుమతులు,ఇతర వివరాల కోసం సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారులను సంప్రదించాలని సీపీ సూచించారు.

**నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

టపాకాయల దుకాణాలను సంబంధిత అనుమతులు పొందిన ఖాళీ ప్రదేశాల్లోనే ఏర్పాటు చేయాలని, ఆ స్థలానికి సంబంధించి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) సమర్పించాలని పోలీసులు స్పష్టం చేశారు. ఒక క్లస్టర్‌లో 50 దుకాణాలకు మించి ఏర్పాటు చేయరాదని సీపీ పేర్కొన్నారు.ప్రజల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో టపాకాయల దుకాణాలకు అనుమతి లేదని, కళ్యాణ మండపాలు, సమావేశ కేంద్రాల్లోనూ దుకాణాలు ఏర్పాటు చేయరాదని సీపీ తెలిపారు. తాత్కాలిక దుకాణాల్లో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని ఆయన సూచించారు.నిబంధనలను ఉల్లంఘించ కుండా, ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వ్యాపారులు పోలీసులకు సహకరించాలని పోలీస్ శాఖ కోరింది.



# నిజామాబాద్ 45వ డివిజన్‌లో రూ.20 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనం సాక్షి:** ఇందూరు నగరంలోని 45వ డివిజన్‌లో రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్, 45వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్ పాల్గొని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా చేపట్టనున్న ఈ పనులతో స్థానిక ప్రజలకు రోడ్డు సౌకర్యం మెరుగుపడటంతో పాటు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి దోహద పడనుంది.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




# ధర్మపురి హిల్స్ మైనారిటీ గర్ల్స్ హాస్టల్స్ విద్యార్థినిలకు శానిటరీ నాప్కిన్స్ అందజేత

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనంసాక్షి:** మహిళా శిశు దివ్యంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం నిర్వహణలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా బుధవారం అర్బన్ ప్రాజెక్టు ధర్మపురి హిల్స్ గర్ల్స్ మైనారిటీ రెసిడెన్షియల్స్ స్కూల్ గర్ల్స్2, గర్ల్స్ 3, హాస్టల్ నందు శానిటరీ నాప్కిన్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా బేటి బచావో బేటి పడావో ప్రాముఖ్యతను వివరించి, మెన్సురల్ హైజిన్, గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫెబా క్రిస్టిన ప్రిన్సిపాల్, ఆయేషా భూతల్ ప్రిన్సిపాల్, స్కూల్ స్టాఫ్, డి హెచ్ ఈ డబ్ల్యు స్టాఫ్, జెండర్ స్పెషలిస్ట్ కవిత 'సౌమ్య , విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో ట్రాన్స్‌జెండర్లకు పోలీసుల కౌన్సెలింగ్

## చట్టాలను గౌరవిస్తూ, సమాజంలో గౌరవప్రదంగా జీవించాలి:సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనం సాక్షి:** ట్రాన్స్‌జెండర్లు చట్టాలను గౌరవిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలిగించ కుండా సమాజంలో గౌరవప్రదమైన జీవనం కొనసాగించాలని సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు బుధవారం సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ట్రాన్స్‌జెండర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ శ్రీశైలం మాట్లాడుతూ శాంతియుతంగా వ్యవహరించాలని, న్యూసెన్స్‌కు పాల్పడకుండా చట్టవిరుద్ధమైన చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు.అనంతరం ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామాజిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత మార్గాల్లో సహాయం పొందాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చట్టాన్ని ఆశ్రయించాలని ఆయన సూచించారు. నిరుత్సాహానికి గురి కాకుండా ఆత్మగౌరవంతో జీవనం కొనసాగించాలని ఆయన తెలిపారు.ట్రాన్స్‌జెండర్లు ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదుర్కొంటే సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 14427ను సంప్రదించాలని ఆయన సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని తగిన మార్గదర్శకత్వం అందించడమే కౌన్సెలింగ్ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ సీఐలు సురేష్, అజయ్, సాయినాథ్, ఎస్సైలు మహేష్, ధీరజ్, మహిళా ఆర్ఎస్ఐ ప్రవంతి, సఖీ సెంటర్ ఇన్‌చార్జి భానుప్రియ, జిల్లాకు చెందిన ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.

# పోలేరమ్మ ఆలయనికి విరాళం:సంపత్ గౌడ్

**లింగంపేట్ అక్టోబర్ 28(జనం సాక్షి)** లింగంపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బుధవారం విరాళాలు అందజేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో లింగంపేట్ మండలం లోనీ లింగంపల్లి గ్రామంలో పోలేరమ్మ తల్లి విగ్రహం కొరకు 12500/- పన్నెండు వేయిల రూపాయలు విరాళం ఆలయ కమిటీ నిర్వాహకులకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల సాయిరాం.జిల్లా యూత్ అధ్యక్షుడు దేగావత్ జైల్ సింగ్.మండల యూత్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి.కృష్ణ గౌడ్.రవి రాజేందర్. సంతోష్. స్వామి. రమేష్. అంజయ్య.అసయా.రాములు. భజన మండలి వారు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టరేట్ సాధించిన హిందీ అధ్యాపకురాలికి సన్మానం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనం సాక్షి:** నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హిందీ అధ్యాపకులుగా పనిచేస్తున్న పి. గోదావరి డాక్టరేట్ సాధించిన సందర్భంగా బుధవారం కళాశాల ప్రిన్సిపల్ గంధం బుద్ధిరాజ్, అధ్యాపకులు సిబ్బంది సన్మానించారు.ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ లో హిందీ రైటర్ రమేష్ చంద్ర షా ఉపన్యాసాల లో "అభివ్యక్త గ్రామీణ ఏవం మహానగరియా జీవన్ కా యథార్థ్" అనే అంశం పై పి. హెచ్.డీ. చేసిన అధ్యాపకురాలు గోదావరికి మంగళవారం హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీ "ఇఫ్లూ" లో గైడ్ ప్రొఫెసర్ శ్యామ్ రావు రాథోడ్ డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలు సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు.

# ఉమ్మడి నిజాంసాగర్ ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడిగా పి. రాములు, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి శెట్టి భాస్కర్ ఎంపిక

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. నూతన అధ్యక్షుడు రాములు

**నిజాంసాగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా ఉమ్మడి నిజాంసాగర్? మహమ్మద్ నగర్ మండలాల ప్రింట్ మీడియా జర్నలిస్టుల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి మండలాలకు చెందిన ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొని, సంఘం బలోపేతం, జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ ఎన్నికల్లో ప్రింట్ మీడియా ఉమ్మడి మండలాల నూతన అధ్యక్షుడిగా పి. రాములు (ఆంధ్రప్రభ) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సిహెచ్. బాల్రాజ్ (సాక్షి), ఎం.డి. జునేద్ (దిశ), ప్రధాన కార్యదర్శిగా రెడ్డి శెట్టి భాస్కర్ (నమస్తే తెలంగాణ), కోశాధికారిగా పి. నవీన్ కుమార్ (నవతెలంగాణ) ఎన్నిక య్యారు. అదేవిధంగా సలహాదారులు గా శ్యామ్ (మనతెలంగాణ), హుల్లాజీ (తెలంగాణ కిరీటం), గౌస్ (సూర్య)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం ఎంపికతో ఉమ్మడి మండలాల్లోని ప్రింట్



మీడియా జర్నలిస్టుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పి. రాములు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఉమ్మడి మండలాల పరిధిలోని ప్రింట్ మీడియా ప్రతినిధులందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కాశి, రహీం, రాజేందర్ రెడ్డి, చైతన్య, గుర్రపు వెంకటేశం, సిహెచ్. రమేష్ తదితర ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బాలసదనం చిన్నారిని దత్తత తీసుకున్న మదనపల్లె దంపతులు

### బాలసదనం చిన్నారికి కుటుంబ ప్రేమ.. కొత్త జీవితానికి అడుగు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జనంసాక్షి)**



బాలసదనంలో ఉన్న ఒక చిన్నారిని ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన దంపతులు బుధవారం నిబంధనల ప్రకారం దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు దత్తత ప్రక్రియను పూర్తి చేసి చిన్నారిని దత్తత తల్లిదండ్రులకు అప్పగించారు. చిన్నారులకు కుటుంబ ప్రేమ, ఆప్యాయత, భద్రతతో కూడిన వాతావరణాన్ని కల్పించి, వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడటమే దత్తత లక్ష్యమని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. దత్తత తీసుకున్న చిన్నారికి మెరుగైన విద్య, వైద్యం, సంరక్షణ అందిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని దంపతులకు సూచించారు. ఈ సందర్భంగా దత్తత తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేష్, సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతిలో వరి దిగుబడి అంచనా

### జాప్తి జానకంపల్లిలో పంట కోత ప్రయోగం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జనం సాక్షి)**



వరి పంట దిగుబడిని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేసేందుకు జాతీయ గణాంక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నాగిరెడ్డిపేట మండలం జాప్తి జానకంపల్లి గ్రామంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు గోపాల్ వ్యవసాయ క్షేత్రంలోని సర్వే నంబర్ 41లో 55 మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్‌ను ఎంపిక చేసి దిగుబడిని అంచనా వేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పంట కోత ప్రయోగాల ద్వారా సేకరించిన వివరాలు పంటల ఉత్పత్తి అంచనాలకు, వ్యవసాయ ప్రణాళికల రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పంటల దిగుబడి వివరాలను కచ్చితంగా అంచనా వేయడంలో ఈ ప్రయోగాలు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ గణాంక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, కన్సల్టెంట్ జీవరత్నం, ఎస్ఎస్ఓ రాకేష్, డిప్యూటీ ఎస్ఓ రమేష్, డీఎస్ఓ హేమావతి, వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఏఈఓ రజిత, సర్పంచ్ వర్షిణి, ఉపసర్పంచ్ బాలరాజు, గ్రామ పంచాయతీ అధికారి రాజు, రైతులు పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌కు ఘన సన్మానం

### గిరిజన సమస్యలను కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకెళ్లిన బంజారా నాయకులు

**సిరికొండ, అక్టోబర్ 28 జనం సాక్షి:** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి వచ్చిన ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌కు బంజారా నాయకులు ఘనంగా సన్మానం చేశారు. సిరికొండ మండల బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రూప్‌సింగ్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివాజీ ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారంపై చర్చించారు. గిరిజనుల సమస్యలు, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలపై నాయకులు ఆయనతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు బంజారా సర్పంచులు, ఉపసర్పంచులు, తండాల ప్రజలు, బంజారా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఫోక్సు కేసులపై విద్యార్థినిలకు అవగాహన

### ఎల్లారెడ్డి మెజిస్ట్రేట్ సుష్మా

**లింగంపేట్ అక్టోబర్ 28(జనం సాక్షి)** లింగంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో బుధవారం సురక్షిత బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి మెజిస్ట్రేట్ సుష్మా కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. అనంతరం విద్యార్థినులకు ఫోక్సుకేస్ పై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని నిర్భయంగా భయం లేకుండా ఉండాలన్నారు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు అల్లరి ముఖాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు అసభ్య పదజాలంతా ఎవరైనా దూషించినట్లయితే వెంటనే సమాచారం అందించాలన్నారు. బాల్యవ్యాలు భావితరాలకు ప్రమాద సంకటిలోని బాల్య వివాహాలకు దూరముండాలన్నారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంట్లో తల్లిదండ్రులకు విద్యార్థినులు అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో లింగంపేట ఎస్సై దీపక్ కుమార్, ప్రిన్సిపల్ వాసంతి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థినిలు ఉన్నారు.

# సహకార సంఘాల పదవుల్లో మాల, మాదిగలకు అన్యాయం!

### ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలి.. అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జనం సాక్షి)** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవుల నియామకాల్లో మాల, మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం అన్యాయమని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల బాబు, జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లన్న ఆరోపించారు. నామినేటెడ్ పదవుల్లో ఎస్సీలకు రిజర్వేషన్లు కేటాయించి, మాల, మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో రిజర్వేషన్ల రోస్టర్ ప్రకారం సహకార సంఘాల పదవులు దక్కేవని, ప్రస్తుతం నామినేటెడ్ విధానంలో ఎస్సీలకు అవకాశాలు తగ్గాయని విమర్శించారు. కామారెడ్డి నియోజకవర్గంలో ఎనిమిది సహకార సంఘాల చైర్మన్ పదవుల్లో ఆరు రెడ్డి సామాజిక వర్గానికి, ఒకటి బీసీకి, మరొకటి ఎస్టీకి కేటాయించారని తెలిపారు. ఎస్సీ మాల, మాదిగలకు ఒక్క పదవి కూడా దక్కలేదని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనూ సహకార సంఘాల చైర్మన్ పదవుల నియామకాల్లో ఎస్సీలకు ప్రాతినిధ్యం కల్పించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలోని ఎస్సీ సెల్ నాయకులు ఈ అంశంపై పార్టీ పెద్దలను ప్రశ్నించాలని సూచించారు. ఎస్సీలకు పదవులు దక్కేలా నాయకులు చొరవ తీసుకోవాలని కోరారు. మాల, మాదిగలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించకపోతే కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ అంశంపై స్పందించి సహకార సంఘాల నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తల్ల గంగారం, జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గైనీ రాజు పాల్గొన్నారు.



# పోలేరమ్మ ఆలయనికి విరాళం:సంపత గౌడ్

**లింగంపేట్ అక్టోబర్ 28(జనం సాక్షి)** లింగంపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి స్వచ్చందంగా ముందుకు వచ్చి బుధవారం విరాళాలు అందజేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో లింగంపేట్ మండలం లోనీ లింగంపల్లి గ్రామంలో పోలేరమ్మ తల్లి విగ్రహం కొరకు 12500/- పన్నెండు వేయిల రూపాయలు విరాళం ఆలయ కమిటీ నిర్వాహకులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల సాయిరాం. జిల్లా యూత్ అధ్యక్షుడు దేగావత్ జైల్ సింగ్. మండల యూత్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి. కృష్ణ గౌడ్. రవి రాజేందర్. సంతోష్. స్వామి. రమేష్. అంజయ్య. అసయా. రాములు.



భజన మండలి వారు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు పరామర్శలు

మంథని, అక్టోబర్ 28, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన చింతల నవీన్ అనే యువకుడు మంథని పెట్రోల్ బంక్ వద్ద జరిగిన యాక్సిడెంట్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులను వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. అలాగే మల్లెపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ తల్లి రాంబాయి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి మంత్రి శ్రీధర్ బాబు పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం వారి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి నారాయణరెడ్డి దంపతులు, ఎరుకల మధు, కాసిపేట బాపు, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు



**రామగిరి, అక్టోబర్ 28, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గోవిందుల సదిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, సాయి ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ ముత్తే చంద్రమౌళి కుమారుడు అరవింద్ కళ్యాణ్ (అభి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన చిత్రపటానికి పుట్ట మధు పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## గంగాపురి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా పసుపు రంగు దినోత్సవ వేడుకలు



**మంథని, అక్టోబర్ 28, (జనంసాక్షి) :** విద్యార్థుల్లో రంగుల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు గంగాపురి పాఠశాలలో బుధవారం పసుపు రంగు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పసుపు రంగు దుస్తులు ధరించి, పసుపు రంగుకు సంబంధించిన పండ్లు, కూరగాయలు, ఇతర వస్తువులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారులకు పుస్తకాల ద్వారా నేర్పించడంతో పాటు, ఇలాంటి ఆచరణాత్మక కార్యక్రమాల ద్వారా బోధిస్తే విషయాలను సులభంగా అర్థం చేసుకుంటారని తెలిపారు. రంగుల గుర్తింపు, వాటి ప్రాధాన్యతను తెలుసుకోవడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరుగుతాయని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్ ఏ. సౌజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఈ-వేస్ట్ నిర్వహణపై జెడ్పీహెచ్ఎస్ ఆరెంద విద్యార్థులకు అవగాహన

**మంథని, అక్టోబర్ 28, (జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా మంథని మండలం లోని ఆరెంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ ఇళ్లలోని పాడైన, పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను పాఠశాలకు తీసుకొచ్చి ఉపాధ్యాయుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ. నరసింహారావు మాట్లాడుతూ పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ బాక్సుల్లో వాటిని వేయాలని, తమ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల ప్రజలకు కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల్లో ఉండే సీసం, పాదరసం వంటి హానికర పదార్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ఇవి మానవ నాడీ వ్యవస్థ, మెదడు, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వివరించారు. పర్యావరణానికి హాని కలగకుండా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి, తగిన పద్ధతిలో రీసైక్లింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ మల్లన్న, ఉపాధ్యాయులు సువార్త, మమత, పద్మజ, గియాజుద్దీన్, శ్రీలత, శ్రీవాణి, సహేందర్ రాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ముస్తాబాద్ అక్టోబర్ 28 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి కలిసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంటే రైతు రాజ్యం అన్నారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాం అన్నారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి దేశంలో ఏ రాష్ట్రం రైతులకు ఖర్చుపెట్టిన విధంగా లక్ష కోట్లకు పైగా ఖర్చుపెట్టింది దయచేసి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం 7 రకాల సన్నాలకు మద్దతు ధర ఇస్తూ దానితోపాటు 500 రూపాయల బోనస్ కూడా చెల్లిస్తుంది ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి బి ఏ సి ఎస్ చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ కొండని రాజిరెడ్డి ఉపసర్పంచ్ తాళ్ళ విజయ్ రెడ్డి మాజీ సర్పంచ్ మట్ట రమణ రెడ్డి ఆరుట్ల మహేష్ రెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోవర్ధన్ నాయక్ ఎద్దండి మహేందర్ రెడ్డి సద్ది మధు బండారి సాయి పుల్లూరి రవి కుంభాల ప్రశాంత్ రైతులు సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజుకు పరామర్శల వెల్లువ

**కమాన్ పూర్, అక్టోబర్ 28, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, వారి సోదరుడు వైనాల వినోద్ ను, వారి కుటుంబ సభ్యులను రామగుండం కమిషనరేట్ ఏసిపి శ్రీనివాస్, ఆర్జి త్రీ సెక్యూరిటీ ఆఫీసర్ కోలా శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసి గంట వెంకట రమణారెడ్డి, ఎన్టిపిసి అధికారి పోచమల్లు, బిజెపి నాయకులు మొలుమూరి శ్రీనివాస్, ఐఎన్టియుసి నాయకులు ఉడత శంకర్, కిరణ్ రెడ్డి, మల్లారెడ్డి, దళిత సంఘం నాయకులు కుక్క చంద్రమౌళి, ఎంపీ కాంటెస్ట్ మెంబర్ రణవేణ లక్ష్మణ్, రామగిరి మండల జర్నలిస్టులు పివి రావు, చిందం రమేష్, కమాన్ పూర్ సహకార సంఘం సెక్రెటరీ తిమ్మరాజు సంతోష్ కుమార్, డైరెక్టర్లు గుండేటి శ్రీ మూర్తి, పాపిరెడ్డి, మంథని రిజిస్టర్డ్ డాక్యుమెంట్ రైటర్స్ సంఘం నాయకులు, 8వ కాలనీ రజక సంఘం నాయకుడు శేఖర్ కుమార్, విశ్వతేజ ఫౌండర్ విజయ్, ఐకెపి సీఏలు ప్రేమలత, రాజేశ్వరి, స్వప్న, జ్యోతి, మండల ఏఎన్ఎంలు రమ, లావణ్య, స్వప్న, చందనాపూర్ యూత్ కాంగ్రెస్ రామ్ కుమార్, రాకేష్, బసంత నగర్ నాయకులు సంతు, బాబు, బ్లాసింగ్ కంపెనీ డ్రైవర్లు రాజేందర్, రమేష్ కుమార్, కాగజ్ నగర్ నాయకులు సుధాకర్, రమేష్, కృష్ణ, హోటల్ మొగిలి, సదానందం, అంగన్వాడీ టీచర్లు పద్మ, రాధా తదితరులు బుధవారం పరామర్శించారు. ఇటీవల ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు తండ్రి వైనాల సాంబయ్య మృతిచెందగా సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంబయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. సాంబయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.

## రుద్రంగిలో గంజాయిపై ఉక్కుపాదం

### - మూత్ర పరీక్షలతో పట్టివేత - సీఐ రవీందర్



**రుద్రంగి అక్టోబర్ 28 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి వలయ పరిధిలోని రుద్రంగి మండలంలో గంజాయి రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నట్లు చందుర్తి వలయ పోలీసు పరిశీలకులు రవీందర్ తెలిపారు.గంజాయి అక్రమ దందాకు అడ్డుకట్ట వేసేందుకు ఒకవైపు విస్తృతంగా తనిఖీలు చేపడుతూనే, మరోవైపు గంజాయి తాగే అలవాటు ఉన్నవారిని సాంకేతికంగా పట్టుకునేందుకు కొత్తగా అందుబాటులోకి వచ్చిన మూత్ర పరీక్ష పరికరాలను వినియోగి స్తున్నామని ఆయన పేర్కొన్నారు.పరీక్ష విధానం గంజాయి తాగినట్లు అనుమానం ఉన్న వ్యక్తుల నుండి మూత్ర నమూనాలు సేకరించి, ఈ ఆధునిక పరికరం ద్వారా అక్కడికక్కడే వేగంగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షలో మూత్రంలో నిర్ణీత పరిమితికి మించి గంజాయిలో ఉండే మత్తు పదార్థవు ఆనవాళ్ళ ఉన్నట్లు తేలితే అనుకూల ఫలితంగా నిర్ధారణ అవుతుందన్నారు. దీని ద్వారా సదరు వ్యక్తి గంజాయి సేవించినట్లు తక్షణమే ప్రాథమికంగా తెలుస్తుందన్నారు. ప్రాథమిక పరీక్షలో అనుకూల ఫలితం వచ్చిన వారికి వైద్యుల సమక్షంలో పూర్తిస్థాయి ప్రయోగశాల పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.పునరావాసం మరియు చట్టపరమైన చర్యలు గంజాయికి బానిసలైన వారిని కేవలం శిక్షించడమే కాకుండా,వారి జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావడమే పోలీసు శాఖ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా పట్టుబడిన బానిసలకు ప్రత్యేకంగా మార్గదర్శకం చేసి,వారిని పునరావాస కేంద్రాలకు తరలించి మార్పు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిశీలకులు రవీందర్ హెచ్చరిక చేస్తూ.. "గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా, రవాణా చేసినా లేదా తాగినా చట్టపరమైన తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినందున బానిసలు తప్పించుకునే అవకాశం లేదని,యువత గంజాయి వంటి పెను ముప్పుకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని మనవి చేస్తున్నాం. ప్రజా ఆరోగ్యం మరియు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. గ్రామాలు, పట్టణాల్లో గంజాయి విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.



## ఎల్ నినోపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**రుద్రంగి అక్టోబర్ 28 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఎల్ నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర స్థాయి నుండి అన్ని మండలాల అధికారులు,ప్రజాప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రుద్రంగి నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, స్పెషల్ ఆఫీసర్ సంపత్,ఎంపీడీవో నటరాజ్,మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తరణ అధికారులు, సర్పంచులు శంకర్, రాందాస్, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వల్ల రానున్న కాలంలో వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు వచ్చే అవకాశం ఉందని,వర్షాభావ పరిస్థితులు,అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం వ్యవసాయ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు.తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని,వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలని, పంటల బీమా చేసుకోవాలని,నీటిని పొదుపుగా వాడుకోవాలని అవగాహన కల్పించారు.




# బాలల భద్రతే సమాజ బాధ్యత

**పోక్సో చట్టంతో చిన్నారులకు పటిష్ట రక్షణ: యశ్వంత్ సింగ్**

**కరీంనగర్ లీగల్, అక్టోబర్ 28 (జనం సాక్షి):**
బాలల హక్కుల పరిరక్షణకు, వారిపై జరిగే నేరాల నివారణకు పోక్సో చట్టం పటిష్టమైన రక్షణ కల్పిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'లో భాగంగా బుధవారం మంకమ్మతోట ధన్గర్వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ, 18 ఏళ్లలోపు బాలబాలికలను లైంగిక వేధింపులు, దాడుల నుంచి రక్షించేందుకు పోక్సో చట్టం-2012 రూపొందించబడిందని వివరించారు. బాలలపై నేరాలు జరిగినప్పుడు లేదా అనుమానం కలిగినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని అన్నారు. బాలల భద్రతకు కుటుంబాలు, విద్యాసంస్థలు, పోలీసు, న్యాయ వ్యవస్థతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో న్యాయవాది ఏ. కిరణ్ కుమార్, టూ టౌన్ ఎస్ఐ నరేష్ రెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిళ్లు ఎలుగు తన్మయి, మర్రి భావన, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొట్టే ప్రమోద, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగుభూమి సంరక్షణ కార్యక్రమంపై రైతులకు అవగాహన

**ముస్తాబాద్ అక్టోబర్ 28 (జనం సాక్షి )**
ముస్తాబాద్ మండలంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారినిర్మలమాట్లాడుతూ.రాష్ట్రంలో ఎల్నినో ప్రభావం కారణంగా వర్షపాతం లోటు, భూగర్భ జలాలు మరియు సాగునీటి లభ్యతపై నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో రైతులు యాసంగి పంటల సాగుపై ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి అని సూచించారు.ఎల్నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటల సాగుపై పునరాలోచన చేయాలని సూచించారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా సాగు విరామం (క్రాప్ హాలిడే) పాటించే అంశాన్ని పరిశీలించాలని, తద్వారా పెట్టుబడులు పెట్టి నష్టపోయే ప్రమాదాన్ని తగ్గించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించు కోవాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు మరియు స్వల్పకాలిక పంటల సూచించారు.వర్షపాతం, భూగర్భ జలాలు, ప్రాజెక్టులు మరియు చెరువుల్లో నీటి నిల్వలను పరిగణనలోకి తీసుకొని పంటల ఎంపిక చేసుకోవాలని, రైతులు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుడదని సూచించారు.రైతులు ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నిర్మల , తహసిల్దార్ అబ్దుల్




ఫారూఖ్, మండల వ్యవసాయ అధికారి అనూష , ఎంపీ ఓ అబ్దుల్ వాజిద్, ఏఈ ఇరిగేషన్, ఎ ఈ,మిషన్ భగీరథ,ఆఖా ఏ పీ ఓ, ఏఈఓ, వివిధ గ్రామాల సర్పంచ్లు పురం అధ్యక్షులు చిగురు నరేష్, మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్, మా దాస్ అనిల్, బొమ్మిన ఆంజనేయులు, గన్నె రఘు, లు పంచాయితీ కార్యదర్శులు, , రైతులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# జీడీకే-11 ఇంక్లైన్ గనిలో విజిలెన్స్ అవగాహన..



గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి సంస్థ రామగుండం ఏరియా?1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు, జీడీకే?11 ఇంక్లైన్ గనిలో అక్టోబర్ 26 నుంచి నవంబర్ 1, 2026 వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా షిఫ్ట్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద ఉద్యోగులకు విజిలెన్స్పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు, అధికారులు, సూపర్వైజర్లు విధుల్లో నిజాయితీ, పారదర్శకత, నిబద్ధతతో పనిచేస్తూ సింగరేణి సంస్థ లక్ష్యాల సాధనలో భాగస్వాములు కావాలని సూచించారు.అవినీతికి సంబంధించిన సమస్యలు లేదా ఫిర్యాదులు ఏవైనా ఉంటే, మాన్వే వద్ద ఏర్పాటు చేసిన విజిలెన్స్ ఫిర్యాదుల పెట్టెలో తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందజేయాలని తెలిపారు. అందిన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలక శ్రీనివాస్, గ్రూప్ ఇంజనీర్ నారాయణమూర్తి, గని మేనేజర్ మాథ్యూస్ జాన్సన్, గని పిట్ సెక్రటరీ నాయిని శంకర్, పిట్ ఇంజనీర్ దాసరి శ్రీనివాస్, సంక్షేమ అధికారి రవీందర్తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం

## మైలారంలో రైతులకు అవగాహన

**గన్నేరువరం, అక్టోబర్ 28 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలం మైలారం గ్రామపంచాయతీ కార్యాలయంలో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, కెవికె జమ్మికుంట సైంటిస్ట్ ప్రశాంతి, హార్టికల్చర్ ఆఫీసర్ రవలి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితి, ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి మాట్లాడుతూ... తక్కువ కాలపరిమితి ఉన్న పంట రకాలను ఎంచుకోవాలని, ఆరుతడి పంటల వైపు రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. నేల పరీక్ష ఆధారంగా ఎరువులు వాడాలని, ఆరుతడి పంటలైన నూనె గింజలు, పప్పు ధాన్యాలను ప్రోత్సహించాలని తెలిపారు. కెవికె సైంటిస్ట్ ప్రశాంతి మాట్లాడుతూ... నేల ఆరోగ్యాన్ని సంరక్షించాలంటే రైతులు వరి కోయ్యకాలు, వ్యర్థాలను తగలబెట్టకుండా నేలను కాపాడాలని, సేంద్రీయ ఉత్పత్తుల వాడకంతో నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని చెప్పారు. హార్టికల్చర్ ఆఫీసర్ రవలి మాట్లాడుతూ... రైతులకు కూరగాయ పంటలు మరియు ఆయిల్ పామ్ పంట లాభసాటిగా ఉంటుందని వివరించారు. ఉద్యానవన శాఖ నుండి డ్రిప్ సబ్సిడీ అందుబాటులో ఉందని, రైతులు దానిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ సర్పంచ్ గాలిపెల్లి పోచవ్వ, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, కెవికె సైంటిస్ట్ ప్రశాంతి, హార్టికల్చర్ ఆఫీసర్ రవలి,ఏఈఓ వంశీధర్,హెచ్ఈఓ క్రాంతి, మైలారం, సాంబయ్య పల్లి రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వంశికకు క్రికెట్ పరికరాలతో పాటు ఆర్థిక సాయం అందించిన చిట్లేని మాధవి వెంకటేశ్వరరావు

**ముస్తాబాద్ అక్టోబర్ 28 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన గూడెపు వంశిక గురించి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు తెలుప గా గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు వంశికను శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది వంశికకు 16 వేల రూపాయల క్రికెట్ కిట్టు మరియు షూస్ అందించడం జరిగింది వంశిక జాతీయ స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొనాలని మన తెలంగాణ రాష్ట్రానికి మన జిల్లాకు చదువుతున్న స్కూలుకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని వెంకటేశ్వరరావు కొనియాడారు, స్కూల్ పి ఈ టి కుంట శ్రీనివాస్ గారిని శాలువా తో సత్కరించారుఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మాదాసు అనిల్ ఉప సర్పంచ్ తాడేపు కొమురయ్య సిరిసిల్ల గూడెం మాజీ సర్పంచ్ చిట్టినేని సరిత శ్రీనివాసరావు , సిరిసిల్ల మాజీ కౌన్సిలర్ కమలాకర్ రావు , స్కూల్ హెడ్ మాస్టర్ హనుమంత రెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# విషాదంలోనూ వెలుగులు పంచిన కుటుంబం..

**- బైరి కిరణ్ నేత్రదానంతో ఇద్దరికి చూపు..**
**- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**

**గోదావరిఖని, జనంసాక్షి :**కుటుంబ పెద్ద అకాల మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్నా.. మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలన్న గొప్ప నిర్ణయం తీసుకున్నారు ఆ కుటుంబ సభ్యులు. గోదావరిఖని బాపూజీనగర్కు చెందిన కిరాణా వ్యాపారి బైరి కిరణ్ (45) మంగళవారం సాయంత్రం గుండెపోటు తో మృతి చెందారు. ఆయన నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి, రామగుండం మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు శశికళ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో వారు వెంటనే అంగీకరించి మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం ఉదయం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, శశికళ ఆధ్వర్యంలో కిరణ్ నేత్రాలను సేకరించి హైదరాబాద్కు తరలించారు. విషాద సమయంలోనూ నేత్రదానానికి అంగీకరించిన కిరణ్ తల్లి లక్ష్మి, భార్య శిరీష, అత్తామామలు బుర్ర్లా సుగుణ, మల్లేశం, కుమారులు మణికంఠ, వివేక్, సోదరుడు శ్రీధర్, మౌనికలను పలువురు అభినందించారు.

**కుటుంబానికి సానుభూతి.. నిర్ణయానికి అభినందనలు**
నేత్రదాత బైరి కిరణ్కు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వెల్దీ కవిత, అనంతరాములు, కే.ఎస్. వాసు, ఆరెపెల్లి రాజమౌళి, తాడబోయిన రామన్న తదితరులు కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో కిరణ్



బాబాయిలు సప్తగిరి, భాస్కర్తోపాటు ఓదెలు, దాసం నారాయణ, ఎం. పాండు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత బాల్య అభియాన్ పై విద్యార్థులకు అవగాహన..

**గోదావరిఖని, జనంసాక్షి :**
బాలల రక్షణ, భద్రత, హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా మండల న్యాయ సేవల కమిటీ, గోదావరిఖని వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షిత బాల్య అభియాన్" కార్యక్రమంలో భాగంగా క్రిష్ణవేణి పాఠశాలలు ? గోదావరిఖని, ఎన్టిపిసి శాఖల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి ఆర్. స్వారిక, అడ్వకేట్ ఎం.డి. ఉమర్, గోదావరిఖని పోలీస్ స్టేషన్?1 సబ్ ఇన్‌స్పెక్టర్ కె. రాజశేఖర్, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విద్యార్థులకు బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం?2012 ( పోక్సో యాక్ట్) గురించి అవగాహన కల్పించారు. బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, అనుచిత ప్రవర్తనను గుర్తించడం, ఆపద సమయంలో ధైర్యంగా సహాయం కోరడం వంటి అంశాలను




వివరించారు. పిల్లల రక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసు శాఖ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. విద్యార్థులు తమ వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని సూచించారు. బాలలపై జరిగే నేరాలను నిరోధించడంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. క్రిష్ణవేణి పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన, భయరహితమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత, హక్కుల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు బాలల భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రతి చిన్నారి హక్కులను గౌరవిస్తూ వారి సురక్షిత భవిష్యత్తుకు బాటలు వేయాలనే సందేశాన్ని అందించారు. "బాలల భద్రత ? మనందరి బాధ్యత. సురక్షిత బాల్యం ? సంతోషకరమైన భవిష్యత్తుకు పునాది."

# యుజిడి నిధులతో పనులు ప్రారంభించిన మేయర్ స్వామి

**గోదావరిఖని, జనంసాక్షి :**
ప్రతి వీధిలో చివరి ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , నీటి సరఫరా, వీధి దీపాలతో పాటు రోడ్డు నిర్మిస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. స్థానిక 43 వ డివిజన్ లో కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరశురామ్ నగర్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యు జి డి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైవ్ ఇంక్ లైన్ బొగ్గు గని ఏర్పడినప్పుడు పని స్థలానికి దగ్గరగా ఉండాలని సుమారు యాభయ్ ఏళ్లక్రితం కొందరు షెడ్లు వేసుకోవడంతో ఈ కాలనీ ఏర్పడిందని అన్నారు. ఆ తరువాత నాటి ఇండ్ల సంఖ్యకు తగ్గట్టుగా చందాలు వేసుకొని యు జి డి నిర్మించుకున్నారని ప్రస్తుతం ఇండ్ల సంఖ్య పెరగడం తో పాటు అది శిధిలమైపోవడంతో వర్షాకాలంలో ఇండ్ల లోకి నీళ్ళు వచ్చి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ఎం. ఎల్ ఎ రాజ్ ఠాకూర్ యు జి డి నిర్మాణానికి హామీ ఇచ్చి స్టాంప్ డ్యూటీ నిధులు రూ 10 కోట్లతో ప్రతిపాదించిన



అభివృద్ధి పనుల్లో చేపట్టాలని ఆదేశించారని అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు ముందే ప్రతిపాదించినప్పటికీ కొంత జాప్యం జరిగినీదని అన్నారు. ప్రస్తుతం పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకొని యు జి డి వేయడంతో పాటు రోడ్డు నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టడం జరగిందని అన్నారు. భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని పెద్ద పైప్ లు వేయడం తో పాటు అత్యంత నాణ్యత తో నిర్మాణం జరుగుతున్నదని అన్నారు. కాగా ఈ సందర్భంగా మేయర్ పరశురామ్ నగర్ లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెసుకున్నారు. నల్లా నీరు వృధా చేయ కుండా పైప్ కు ఆన్ ఆఫ్ కాక్ అమర్చు కోవాలని గృహస్థులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి , నాయకులు దాసరి విజయ్ తదితరులు ఉన్నారు.



# ఆర్‌జీ-2 ఏరియాలో సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం

## సైబర్ నేరాల పట్ల ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలి

**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)అక్టోబర్ 28:**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం-2 ఏరియాలో బుధవారం స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా సేఫ్టీ ఆఫీసర్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ విభాగం సీనియర్ ప్రోగ్రామర్ అశ్విని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, వీడియోల ద్వారా సైబర్ భద్రతకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. బలమైన పాస్‌వర్డ్‌ల వినియోగం, అనుమానాస్పద ఫిషింగ్ ఈ-మెయిల్స్ పట్ల అప్రమత్తత, నమ్మకమైన వనరుల నుంచే ఫైళ్లను డౌన్‌లోడ్ చేసుకోవడం, కంప్యూటర్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం, అధికారిక సమాచారాన్ని భద్రంగా ఉంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అశ్విని మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల కూడా కీలకమైన సమాచారం ఇతరుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఉద్యోగులు తెలియని లింక్‌లను క్లిక్ చేయకుండా, అనుమానాస్పద ఈ-మెయిల్స్‌కు స్పందించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంస్థకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడంతో పాటు, సింగరేణి భద్రతా విధానాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం సైబర్ భద్రతపై నిర్వహించిన క్విజ్ పరీక్షలో మొత్తం 20 మార్కులకు గాను ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ గంధం సాంబశివరావు, అధికార ప్రతినిధి ఎన్. వేణుగోపాల్, ఏరియా సర్వే ఆఫీసర్ బంధోపాధ్యాయ చటర్జి, అడిషనల్ మేనేజర్ (ఎంవీటీసీ) కె. సురేష్ బాబు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ సునీల్ ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్‌తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





# పి.టి. స్వామి మరణం తీరని లోటు

## ట్రస్మా తరపున ప్రగాఢ సంతాపం

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 28 ( జనం సాక్షి) :**
ప్రముఖ విద్యావేత్త, సామాజిక సేవకులు పి.టి. స్వామి అకాల మరణం పట్ల తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నానని, వారి మరణం విద్యా రంగానికి, సమాజానికి తీరని లోటు అని ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా. యాదగిరి శేఖర్ రావు అన్నారు. బుధవారం రోజు గోదావరిఖని లోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, అశ్రు నివాళులను అర్పించారు. ఈ కార్యక్రమంలో అబ్బు కేశవ రెడ్డి, అబ్బు బుచ్చి రెడ్డి, పాశం ఓదెలు యాదవ్, ఏ. శ్రీనివాస్, విజయానంద్, యం సంజీవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్

**కమాన్ పూర్, అక్టోబర్ 28 (జనంసాక్షి ) :**
పోలీసు అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. పురవీధుల గుండా తిరుగుతూ బస్టాండ్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులను పెట్టి నివాళులు అర్పించారు. సందర్భం గా ఎస్సై కొట్ట ప్రసాద్ మాట్లాడుతూ.. సమాజ హితం కోసం ఎందరో పోలీసు అమరవీరులు తమ జీవితాలను త్యాగం చేశారని.. వారందరికీ మనం ఘనంగా నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్ర మంలో కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఆదివారాహా దేవస్థానం డైరెక్టర్ శ్రీనివాస్, మల్యాల మహేష్, యూసఫ్ లల్లు, రణవీణ లక్ష్మణ్ తో పాటు అధిక సంఖ్యలో యువకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






# బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక పాత మున్సిపల్ కార్యాలయ సమీపంలోని 60వ డివిజన్ మారుతి నగర్‌లో ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు రూ. 2 కోట్ల 12 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) బాలికల వసతి గృహాన్ని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ మేయర్ మహంకాళి స్వామి, ఎన్టీపీసీ ఈడీ ఫైజ్ తయ్యబ్, సంబంధిత డివిజన్ కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు. ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఈ వసతి గృహం ద్వారా ప్రభుత్వ ఎస్సీ బాలికలకు మెరుగైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. విద్యార్థినులు సురక్షితమైన వాతావరణంలో ఉంటూ విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు ఈ వసతి గృహం ఎంతగానో దోహదపడనుంది. బాలికల విద్యాభివృద్ధికి, వారికి మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ఇటువంటి వసతి గృహాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్న అల్లీపూర్ విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాధికారి

**రాయికల్ అక్టోబర్ జనం సాక్షి :**
బుధవారం అల్లీపూర్ పాఠశాలకు విచ్చేసిన జిల్లా విద్యాధికారి రాము ఈ విద్యా సంవత్సరం రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్, యోగ, కబడ్డీ, బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపి



కైన క్రీడా కారులకు అభినందనలు తెలిపి సర్టిఫికెట్ లను అందజేసిజాతీయ స్థాయిలో కూడా పాల్గొనాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాఘవులు, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్,ప్రధానోపాధ్యాలు కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యం- ప్రయాణికుల ఇక్కట్లు

◆అభివృద్ధిలో సిరిసిల్ల ఫస్ట్...
బస్టాండ్లలో మాత్రం అవే అవస్థలు!
◆పాత బస్టాండ్‌లో రెండు దశాబ్దాలుగా ప్రయాణికుల కష్టాలు..
◆కొత్త బస్టాండ్‌లోనూ సమస్యలే!
నీడ కరువు.. వర్షపు నీటితో ఇబ్బందులు..
◆ ప్రమాదాలపై ప్రజల ఆందోళన








**సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 28 (జనం సాక్షి):** సిరిసిల్ల పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని పాలకులు చెబుతున్నా.ప్రయాణికులకు కనీస రవాణా సౌకర్యాలు కల్పించడంలో మాత్రం ఆశించిన మార్పు కనిపించడం లేదు. ఒకవైపు రెండు దశాబ్దాలుగా పాత బస్టాండ్ సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోగా, మరోవైపు కొత్త బస్టాండ్‌లోనూ మౌలిక వసతుల కొరత ప్రయాణికులను వేధిస్తోంది. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ బస్సుల కోసం నిరీక్షించే ప్రయాణికుల అవస్థలు పాలకుల అభివృద్ధి మాటలకు అద్దం పడుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రెండుదశాబ్దాలైనా మారని పాత బస్టాండ్ పరిస్థితి**

మండల స్థాయి నుంచి జిల్లా కేంద్రంగా ఎదిగిన సిరిసిల్లలో జనాభాతో పాటు రవాణా అవసరాలు గణనీయంగా పెరిగాయి. అయినప్పటికీ పాత బస్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు మాత్రం మెరుగుపడలేదు. మున్సిపల్ ఆధ్వర్యంలో రెండంతస్తుల భవనం, దుకాణాలు నిర్మించినప్పటికీ ప్రయాణికులు సేదతీరేందుకు సరైన నీడ, కూర్చునేందుకు తగిన స్థలం లేకపోవడం విచారకరం. పరిమిత స్థలంలోనే కార్గో సేవలు కొనసాగుతుండటంతో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు నిలబడేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలతో ప్రయాణించేవారి అవస్థలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

**బస్సుల రాకపోకలకు ఇరుకు ప్రాంగణం**

కరీంనగర్, కామారెడ్డి, సిద్దిపేట తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సుల రాకపోకలకు పాత బస్టాండ్ ప్రాంగణం సరిపోవడం లేదు. ఒక బస్సు వెళ్లిన తర్వాతే మరో బస్సు కదిలే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికులకు సేవలందించే బస్సులను సైతం బస్టాండ్‌లో తగిన స్థలం లేక చెట్ల కింద, దుకాణాల ముందు నిలపాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో ప్రయాణికులతో పాటు దుకాణాల యజమానులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**వర్షాకాలం వస్తే పాత బస్టాండ్ ఆవరణలో నీటి కష్టాలు.**

వర్షాకాలం వచ్చిందంటే పాత బస్టాండ్ పరిసరాల్లో ప్రయాణికుల ఇబ్బందులు మరింత తీవ్రమవుతున్నాయి. ముఖ్యంగా కరీంనగర్, కామారెడ్డి వైపు వెళ్లే రహదారిపై వర్షపు నీటితో పాటు మురుగునీరు వచ్చి చేరుతుండటంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా చేరుతున్న వర్షపు నీరు, మురుగు కాలువల నుంచి ప్రవహించే నీరు సక్రమంగా బయటకు వెళ్లే మార్గం లేక రోడ్డుపైనే నిలిచిపోతోంది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గతంలో ఎగువ ప్రాంతంలో ఉన్న కాలువను పునర్నిర్మించినప్పటికీ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని స్థానికులు పేర్కొంటున్నారు. వర్షపు నీరు, మురుగునీరు రహదారిపై నిలిచిపోకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతున్నా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**కొత్త బస్టాండ్‌లోనూ సమస్యల స్వాగతం!**

పట్టణ అభివృద్ధిలో భాగంగా కొత్త బస్టాండ్ ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ కూడా సమస్యలు పూర్తిగా తొలగిపోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్మికులు అధికంగా నివసించే బీవైనగర్ ప్రాంతంలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా రవాణా సదుపాయాలు, రహదారి భద్రతా చర్యలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సమీపంలోని టీజీఎస్ఆర్టీసీ బస్ డిపో, కొత్త బస్టాండ్ పరిసరాల్లో వాహనాల రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.కొత్త బస్టాండ్ పరిసరాలను అధికారులు పట్టించుకోవడం లేదని, కొన్ని ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువుల సంచారం, వాటి వ్యర్థాలతో పరిసరాల్లో దుర్వాసన వెదజల్లుతోందని చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో బస్ డిపో నుంచి బస్టాండ్ వరకు వర్షపు నీరు నిలిచి చెరువును తలపించే పరిస్థితులు ఏర్పడు తున్నాయని పేర్కొంటున్నారు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నీటి నిల్వ సమస్యను పరిష్కరించడంతో పాటు రహదారి భద్రతను మెరుగుపరచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అభివృద్ధి అంటే భవనాలేనా.. సౌకర్యాల మాటేమిటి?**

సిరిసిల్ల పట్టణం విస్తరిస్తున్న తరుణంలో ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్టాండ్లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. భవనాలు, దుకాణాలు నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ వాతావరణం కల్పించినప్పుడే అభివృద్ధికి సార్థకత చేకూరుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పాత బస్టాండ్‌లో ప్రాంగణాన్ని విస్తరించడం లేదా అందుబాటులో ఉన్న స్థలాన్ని సమర్థంగా వినియోగించడం, ప్రయాణికులకు నీడ, కూర్చునే సౌకర్యాలు కల్పించడం, బస్సుల రాకపోకలకు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే వర్షపు నీరు, మురుగునీరు రహదారులపై నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్త బస్టాండ్ పరిసరాల్లో వర్షపు నీటి నిల్వను నివారించడంతో పాటు పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని, ప్రమాదాల నివారణకు తగిన రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు. గత ఆరు నెలలుగా సులబ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో మహిళ ప్రయాణికులు అష్ట కష్టాలు పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పాత, కొత్త బస్టాండ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సిరిసిల్ల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అభివృద్ధి మాటలకే పరిమితం కాకుండా.. ప్రయాణికుల కష్టాలు తీరినప్పుడే నిజమైన అభివృద్ధి కనిపిస్తుందని వారు పేర్కొంటున్నారు.

## పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయం

మెలగాలని సూచించారు.ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని చెప్పారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, పోలీసుల సేవలు, విధి నిర్వహణలో వారు ఎదుర్కొనే సవాళ్లపై ప్రజల్లో అవగాహన కల్పించడమేనన్నారు.ప్రజలు పోలీసులకు సహకరిస్తూ చట్టాలను గౌరవించాలని, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.ఈ 2కె రన్ లో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు,సిఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్,ఆర్.ఐ మధుకర్, ఎస్.ఐ లు , విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, వాకర్స్ పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావాలపై సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..



గోదావరిఖని, జనంసాక్షి : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన ఎల్ నినో ప్రభావాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎల్ నినో ప్రభావాల నేపథ్యంలో ఎదురయ్యే పరిస్థితులు, వాతావరణ మార్పుల ప్రభావం, వ్యవసాయం మరియు ప్రజలపై వాటి ప్రభావాలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకతపై సమావేశంలో చర్చించారు.

# వే సైదాపూర్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి

◆రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది

◆వే సైదాపూర్ మండలంపై వివక్ష ఎందుకు రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా

◆బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు చల్మల రాజేశ్వర్ రెడ్డి



**సైదాపూర్ అక్టోబర్ 28 (జనం సాక్షి)**

సైదాపూర్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి, కరువు పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకోవాలని మండలాన్ని కరువు మండలంగా తక్షణమే ప్రకటించాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి మండల శాఖ ఆధ్వర్యంలో సైదాపూర్ పాతబస్టాండ్ నుండి భారీగా ర్యాలీ గా బయలుదేరి మండల తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ గారికి ఎంపిడిఓ కార్యాలయం లో ఎంపిడిఓ గారికి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ నిర్లక్ష వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు రైతాంగం ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి, వారికి తక్షణమే ప్రభుత్వ సహాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని. కరువు పరిస్థితులతో నష్టపోతున్న రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంలో ఎందుకు జాప్యం చేస్తోందని . రైతుల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కరువు మండలంగా ప్రకటించి, అర్హులైన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు సైదాపూర్ మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారా లేక సవతి తల్లి ప్రేమ చూపుతున్నారా అని ప్రశ్నించారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి , రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సైదాపురు మండల రైతాంగానికి న్యాయం జరిగే వరకు భారత రాష్ట్ర సమితి ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వే సై దా పూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు, రైతులకు అందాల్సిన సహాయ చర్యలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు కరువు పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ఆదుకోవాలి అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం, సహాయక చర్యలు అందించాల రైతాంగ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బా రస మండల శాఖ అధ్యక్షుడు చెల్మల్ల రాజేశ్వర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి రవీందర్ గౌడ్ మాజీవైస్ ఎంపీ పి రావుల శ్రీధర్ రెడ్డి మండల బారస మాజీ అధ్యక్షుడు సొమరపు రాజయ్య సర్పంచులు చాడ అఖిల ప్రకాశ్ రెడ్డి . మేడవేని గోపాల్. మచమల్ల శ్రీకాంత్ ఉప సర్పంచ్ లు కె విరస్వామి . కే.వినయ్ టి శ్రీనివాస్ బా రస మండల నాయకులు తిరుపతి గౌడ్ మట్టెల రవీందర్ . బి రమేష్ నాయక్ వి రమేష్ కొత్త మధుసూదన్ రెడ్డి మునిపల శ్రీనివాస్ ఆర్ తిరుపతి. జి శ్రీనివాస్ ఆ సరి స్వామి ఏం సుధాకర్ బి పరశురాములు గుళ్ళ అశోక్. రా మ్మన్న .రవీందర్ మహిపాల్ సింగ్ దూల సురేష్ బత్తుల మోహన్ తొడేటి అశోక్ .జీవన్ రెడ్డి .తిరుపతి టీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా దేవభక్తుని నాగేశ్వర్ రావు ప్రమాణస్వీకారం

**బోధన్, అక్టోబర్ 28 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం పెంటాకుర్దు గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవభక్తుని నాగేశ్వర్ రావు బుధవారం బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా దేవభక్తుని నాగేశ్వర్ రావు సంతకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, నాపై ఎంతో నమ్మకం ఉంచి బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్గా పదవి అందించిన బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి ఎప్పటికీ కృతజ్ఞుడై ఉంటానని ఆయన స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా మార్కెట్ కమిటీ పరిధిలోని మండల రైతుల అభివృద్ధి కోసం బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సహకారంతో ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కు తన పూర్తి సహకారాన్ని అందించడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. మార్కెట్ కమిటీ పరిధిలోని మండలాల రైతులు, కమిటీ పాలకవర్గం సమిష్టి కృషితో బోధన్ మార్కెట్ కమిటీని అభివృద్ధి బాటలో పయనించేందుకు చర్యలు తీసుకుంటానని చైర్మన్ దేవభక్తుని నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మానాల మోహన్ రెడ్డి, గడుగు గంగాధర్, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, కౌన్సిలర్ లంక రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకు దాము, పాషా, సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, ఎడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొబిన్ ఖాన్, మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి జి భారతి, జిల్లా మార్కెటింగ్ అధికారిని ఎస్ గంగు, సిబ్బంది గంగారెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ పరిధిలోని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## రక్తదానంతో మహిళను ఆదుకున్న ఆసరా ఫౌండేషన్

**కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 28, ( జనం సాక్షి):**

ఆపదలో ఉన్న మహిళకు అత్యవసరంగా రక్తదానం చేసి ఆసరా ఫౌండేషన్ అండగా నిలిచింది. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలానికి చెందిన ఓ మహిళ అనారోగ్యంతో చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆమెకు రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న కరీంనగర్‌కు చెందిన ఆసరా ఫౌండేషన్ ఆపదలో సహాయానికి స్పందించి, సంస్థ సంయుక్త కార్యదర్శి ఎం. రవిచందర్ 17వసారి, న్యాయవాది టి. పవన్ కుమార్ 10వసారి రక్తదానం చేసి మహిళకు సహాయం అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ రక్తదాతలను అభినందించారు. సంస్థ సభ్యులు కె. ప్రవీణ్, జి. తిరుపతి, ఎస్. నిఖిల్ తదితరులు రక్త దాతలను ప్రశంసించారు. అత్యవసర సమయాల్లో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకుల పంపిణీ

### రంగ ప్రతాప్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం

**గంభీరావుపేట, అక్టోబర్ 28, జనం సాక్షి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమానికి మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రంగ ప్రతాప్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని బియ్యం, కిరాణా సామగ్రి, పండ్లను ఆశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సాగౌడ్‌కు అందజేశారు. వృద్ధాశ్రమంలోని వారికి అవసరమైన సరుకులను అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు.



## కరువు మండలాల్లో కథలాపూర్ జాబితా లేనందు బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోక

**కథలాపూర్ అక్టోబర్ 28 (జనం సాక్షి )**

కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం చేపట్టి రోడ్డుపైన బైటాయించారు. బీజేపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న ప్రకటించిన కరువు మండలాల జాబితాలో కథలాపూర్ మండలానికి చోటు కల్పించకపోవడం తీవ్ర నిరాశకు గురించేసింది. వర్షభావ పరిస్థితులతో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిందిపోయి కరువు మండలాల జాబితాలో కథలాపూర్ మండలాన్ని విస్మరించడం అన్యాయం అన్నారు. కథలాపూర్ మండలాన్ని కరువు మండలాల జాబితాలో వెంటనే చేర్చాలి అలాగే అర్హులైన రైతులకు సహాయక చర్యలు అందించాలి రైతులకు న్యాయం జరగలేని పక్షంలో బీజేపి ఈ పోరాటాన్ని ఉదృతం చేస్తుందని నాయకులు హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిషోర్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపల్లి గోపాల్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్, కథలాపూర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి : భాజపా డిమాండ్

**సైదాపూర్ అక్టోబర్ 28 (జనం సాక్షి)**





ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా సైదాపూర్ మండలాన్ని తక్షణమే కరువు ప్రభావిత మండలంగా ప్రకటించాలని కోరుతూ భాజపా సైదాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కు ఏవో కు వినతిపత్రం ఇచ్చారు. మండలంలోని వ్యవసాయ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు పంట నష్టపరిహారం, పంటల బీమా తదితర ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దెంచనాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మునిపాల అశోక్, సీనియర్ నాయకులు నెల్లి శ్రీనివాస్, భాషవేణి కిరణ్, ఆవుల కృష్ణ ప్రసాద్, గొడిశాల కిరణ్, తూటి శ్రీనాథ్, దోకిడి రాజేశ్వర రావు, ఈరాల శ్రీనివాస్, తలారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు .

## కరువు మండలంగా ప్రకటించాలని బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో

**మల్యాల అక్టోబర్ 28 (జనం సాక్షి)**



మల్యాల మండలం కరువు మండలంలో ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మల్యాల క్రాస్ రోడ్ లో బిజెపి పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బింగి వేణు ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు వేణు మాట్లాడుతూ రాస్తారోకోకు రాకుండా మండల అధ్యక్షుడు మల్లేశం అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలంగాణలో 365 కరువు మండలాలుగా ప్రకటించడంలో మల్యాల మండలాన్ని ప్రకటించకపోవడం బాధాకరమని చొప్పదండి నియోజకవర్గం లో దాదాపు 35 శాతం తక్కువ వర్షపాతం నమోదయిందని, మండలంలో ఖరీఫ్ కి సంబంధించిన ధాన్యం దాదాపుగా 2 లక్షల క్వింటాళ్ల ధాన్యం రావాల్సి ఉండగా వర్షాభావ పరిస్థితుల వల్ల సాగునీరు లేక దాదాపుగా సగానికి సగం దిగుబడి రాక రైతన్నలు నష్టపోయే అవకాశం ఉందని మండలాన్ని కరువు మండలంగా ప్రకటిస్తే రైతులకు ఎన్ డి ఆర్ ఎఫ్ నిధులు ఆసరాగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని కరువు మండలాలకు ప్రత్యేక నిధులను కరువు బత్యం కింద రైతన్నలకు అందించాలని వ్యవసాయ రుణాలను రీ షెడ్యూల్ కు బదులుగా పూర్తిగా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిల్లి రాజశేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పొనుగంటి గౌతమ్ రాజ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుంకపాక బైటేష్, గడ్డం నాగరాజ్, గడ్డం గంగయ్య, చిన్న మల్లేశం, జనగాం రాములు, నీలం రవి, బండారి రాజు, పంబాల గంగాధర్, మహేష్, వంశీ, కుసుమ సాయికిరణ్, నీలం రవి, డబ్బు గోవర్ధన్, గుండేటి గంగారాం, షేర్ల పరశు రాం, బూత్ అధ్యక్షుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతులు జోడించి చెబుతున్నా పంట మార్పిడికి వెళ్ళండి

**◆వ్యవసాయానికి నిజాంసాగర్ చుక్క నీరు వదలం**

**◆బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**



**బోధన్, అక్టోబర్ 28 ( జనంసాక్షి ) :**
ప్రస్తుత ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించాలని, నిజాంసాగర్ నీటిని వ్యవసాయానికి చుక్క నీరు వదిలే ప్రసక్తే లేదని అయితే రైతులకు చేతులు జోడించి చెబుతున్నా రైతులు పంట మార్పిడికి వెళ్లాలని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కోరారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవభక్తుని నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్లినో ప్రభావంతో నీటి ఎద్దడి అధికంగా ఉండే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు చెప్తున్నారని అందువల్ల రైతులు సాధ్యమైనంత వరకు ఆర్తడి పంటలపై దృష్టి సారించాలన్నారు. అయితే కొంతమంది ప్రభుత్వం పై బురదజల్లే విధంగా వారి పంట వేయొద్దు అని ప్రభుత్వం చెబుతున్నట్లు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నీటి లభ్యతను బట్టి అధికంగా సాగు చేయకుండా కొద్దిపాటిలో వరి పంట వేసుకునే వెసులుబాటు రైతులకు అవగాహనపై ఉంటుందనే విషయాన్ని గ్రహించి ముందుకు సాగలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో విద్యకు పెద్దపీట వేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఉత్తీర్ణత శాతం వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితులను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరించాలని, పనిచేయని వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, బోధన్ ఆర్డీవో విజయ కుమారి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మానాల మోహన్ రెడ్డి, గడుగు గంగాధర్, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకుదాము, పాష కౌన్సిలర్ లంక రవి, సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, ఎడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొబిన్ ఖాన్, మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి జి భారతి, జిల్లా మార్కెటింగ్ అధికారిని ఎస్ గంగు, సిబ్బంది గంగారెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ పరిధిలోని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు సాలూర విద్యార్థుల ఎంపిక



**బోధన్,అక్టోబర్ 28 ( జనంసాక్షి ) :**
సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు రాజీమంజిషా హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో తోడ్పడతాయని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులను ఇంతటి ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ (పి.డి) సంగీతరావును ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఫిజికల్ డైరెక్టర్ సంగీతరావు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎంపికైన క్రీడాకారులు షేక్ సమీర్, సంహిత్ శాలువాలతో ఘనంగా సత్కరించి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా రాణించి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## చెక్కపెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వేములవాడ రూరల్, అక్టోబర్ 28 (జనం సాక్షి):**
రైతులకు మద్దతు ధర కల్పించి, మధ్యవర్తుల దోపిడీని అరికట్టడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం చెక్కపెల్లి గ్రామంలో పీఏసీఎస్ (సింగిల్ విండో) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తోందన్నారు. తెలంగాణ నేలకు అనుకూలమైన 7 రకాల సన్న వడ్ల సాగుపై రైతులకు ముందే అవగాహన కల్పించామని పేర్కొన్నారు. రూ.2 లక్షల పంట రుణమాఫీ ద్వారా రాష్ట్రంలో 25.25 లక్షల కుటుంబాలకు రూ.20,650 కోట్ల మేర మేలు జరిగిందని తెలిపారు.?కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యంలో 17% తేమ పరిమితి ఉండేలా రైతులు జాగ్రత్తపడాలని, బహిరంగ మార్కెట్‌లో మంచి ధర లభించని పక్షంలో ప్రభుత్వ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?ఈ కార్య క్రమం లో స్థానిక సింగిల్ విండో పాలకమండలి సభ్యులు, ప్రజాప్రతి నిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ (ఐకేపీ) నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వర్షాభావ సూచనలు.. రైతులు అప్రమత్తం కావాలి

**ఎల్‌నినో ప్రభావంపై దుండ్రపల్లిలో అవగాహన సదస్సు**

**వ్యవసాయాధికారుల సమన్వయంతో పంటల పరిరక్షణ**

**బోయినపల్లి, (జనం సాక్షి)**
ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు, వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున రైతులు తగిన అప్రమత్తతతో వ్యవసాయ పద్ధతులు పాటించాలని పలు శాఖల అధికారులు సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం దుండ్రపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో వాతావరణ మార్పులను తట్టుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాన్ని తగ్గించేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల, విద్యుత్తు శాఖల సమన్వయంతో రైతులకు ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తామని స్పష్టం చేశారు.
రైతులకు అధికారుల కీలక సూచనలు నీటి పొదుపు అందుబాటులో ఉన్న సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి. అవసరాన్ని బట్టి పంటలకు తడులు అందించాలి.తేమ సంరక్షణ వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే నేలలో తేమను సంరక్షించే యాజమాన్య పద్ధతులు పాటించాలి.ప్రత్యామ్నాయ పంటలు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ, అంతర పంటల సాగును చేపట్టాలి.ఎరువుల వినియోగం అధికారుల సలహాల మేరకు అవసరమైన మోతాదులోనే ఎరువులు, పురుగుమందులు వాడాలి.వనరుల జాగ్రత్త విద్యుత్తు మోటార్లు, నీటి వనరుల వినియోగంలో జాగ్రత్తలు వహించాలి.సకాలంలో సంప్రదింపులు పంటల్లో తెగుళ్లు, పురుగుల ఉధృతి కనిపిస్తే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య, మండల ప్రత్యేక అధికారి శరత్ బాబు, తహసీల్దార్ షరీఫ్ మోహియోద్దీన్, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి ప్రణిత, ఏఈవో లక్ష్మణ్‌తో పాటు నీటిపారుదల, విద్యుత్తు శాఖ ఏ ఈ లు, గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కరువు మండలాల జాబితాలో వేములవాడ రూరల్‌ను చేర్చాలి

వేములవాడ, అక్టోబర్ 28 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో వేములవాడ రూరల్ మండలాన్ని చేర్చకపోవడాన్ని నిరసిస్తూ, వేములవాడ రూరల్ బీజేపీ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ, వేములవాడ రూరల్ మండలంలో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, కరువు మండలాల జాబితాలో ఈ ప్రాంతానికి చోటు కల్పించకపోవడం అన్యాయమని అన్నారు. అసలు ఏ ప్రాతిపదికన కరువు మండలాలను ప్రకటించారు? ఏ విధానాన్ని అనుసరించి అధికారులు నివేదికలను రూపొందించారు అనే విషయాలను రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.రైతులు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, తక్షణమే వేములవాడ రూరల్ మండలాన్ని కూడా కరువు మండలాల జాబితాలో చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే స్పందించి వేములవాడ రూరల్ మండలాన్ని కరువు జాబితాలో చేర్చకపోతే, రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని బూరుగుపల్లి పరమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండల ఉపాధ్యక్షుడు లింగంపల్లి కుంటయ్య, ఉప సర్పంచ్ గుంటి వంశీకృష్ణ, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్ల వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు సాగర్ల నరేష్, సార నర్సయ్య, పెద్దపెల్లి మనోజ్, తీగల రంజిత్, సీనియర్ నాయకులు గోపు రమేష్, పంచరపుల మహేష్, చింతకుంట గౌతమ్, సుంకరి వంశీకృష్ణ, సుంకరి రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## నాటుసారా రవాణా చేస్తూ వ్యక్తి అరెస్ట్

**టీవీఎస్ బైక్‌తో పాటు 2.5 లీటర్ల సారా స్వాధీనం**



కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జనం సాక్షి)
రామారెడ్డి మండలం కన్నాపూర్ తండాకు చెందిన కాట్రోత్ మహిపాల్ (28) నాటుసారా రవాణా చేస్తుండగా జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. బుధవారం ఉదయం కన్నాపూర్?రామారెడ్డి రోడ్డులోని సాయిలు పౌల్ట్రీ ఫారం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, టీవీఎస్ బైక్‌పై 2.5 లీటర్ల నాటుసారా తరలిస్తున్న మహిపాల్‌ను గుర్తించి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సారాతో పాటు బైక్‌ను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు.జిల్లాలో నాటుసారా, గంజాయి అక్రమ తయారీ, విక్రయాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మధ్య నిషేధ, ఎక్సైజ్ అధికారి బి. ముకుంద రెడ్డి హెచ్చరించారు. నిందితులను ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట బైండోవర్ చేస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమాలపై సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఎం. శంకర్, అమృత రెడ్డి, రాజు, మహిళా కానిస్టేబుల్ శిరీష పాల్గొన్నారు.

# గంభీరావుపేటను కరువు మండలంగా ప్రకటించాలి

### సాధారణ వర్షపాతం కంటే 30 నుంచి 35 శాతం తక్కువ వర్షాలు

### ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించాలి.. బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్

**గంభీరావుపేట, అక్టోబర్ 28, జనం సాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ (ఎమ్మార్వో)కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్ మాట్లాడుతూ.. గంభీరావుపేట మండలంలో సాధారణ వర్షపాతం కంటే 30 నుంచి 35 శాతం తక్కువ వర్షాలు కురిశాయని తెలిపారు. ప్రభుత్వం ఏ ప్రాతిపదికన కరువు మండలాలను ప్రకటిస్తుందో స్పష్టం చేయాలని కోరారు. మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, గంభీరావుపేటను కరువు మండలంగా ప్రకటించాలని



డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు సర్వోత్తమ్, ఎస్సీ మోర్చా నాయకుడు మచ్చ, ఐటీ సెల్ కన్వీనర్ రవీందర్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ యాదవ్‌తో పాటు నాయకులు కృష్ణకాంత్ యాదవ్, రవీందర్, తిరుపతి, ఎల్లం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన గంభీరావుపేట ఏఎంసీ పాలకవర్గం

### చైర్మన్ హమీద్, వైస్ చైర్మన్ భాస్కర్‌కు మంత్రుల శుభాకాంక్షలు

**గంభీరావుపేట, అక్టోబర్ 28, జనం సాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నూతన పాలకవర్గం బుధవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో పాటు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మహ్మద్ హమీద్, వైస్ చైర్మన్ మేడ భాస్కర్‌తో పాటు డైరెక్టర్లు శ్రీజ, సతీష్ రెడ్డి, వేణుగోపాల్, రాజమల్లయ్య, సంతోష్, రఘువీరప్రసాద్, శ్రీనివాస్, రామ్, మధుసూదన్ రెడ్డి, రమేష్ గౌడ్, స్టీఫెన్, మురళి తదితరులు మంత్రులను కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్



హమీద్, వైస్ చైర్మన్ భాస్కర్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ హమీద్ తనకు సహకరించిన మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు, పీఏసీఎస్ చైర్మన్ వేశాల వెంకటి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### - అసువులు బాసిన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం

### - సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**సుల్తానాబాద్,అక్టోబర్ 28(జనంసాక్షి) :** విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి అన్నారు.బుధవారం సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్,జూలపల్లి,ఎలిగేడు, పొత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, పోలీసులు సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని,సైకిల్ ర్యాలీను తెలంగాణ చౌరస్తా నుండి డీసీపీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ, నిత్యం విధి నిర్వహణలో ఉండి ప్రజలకు సేవలను అందిస్తున్న పోలీసులు పలు సంద ర్భాల్లో అశువులు బాయడం బాధాకరమని పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు.అనంతరం ర్యాలీ తాసిల్ కార్యాలయం, సివిల్ ఆస్పత్రి, శివాలయం, పాత జెండా, పోలీస్ స్టేషన్, రాజీవ్ రహదారి నుండి పూసాల ఎక్స్ రోడ్ నుండి



వివేకానంద స్కూల్ వరకు చేరిన ర్యాలీ అనంతరం తిరిగి తెలంగాణ చౌరస్తా కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చంద్రకుమార్,మధుకర్,గట్ల సుధాకర్,సర్కిల్ పరిధిలోని పోలీస్ లతోపాటు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, సుల్తానాబాద్ మండల సీనియర్ పాత్రికేయులు,పెగడ చందు కొమురవెల్లి భాస్కర్ ,న్యాతరి శ్రీనివాస్,చొప్పరి సుమన్, క్రీడాకారులు,విద్యార్థులు,పలువురు పాల్గొన్నారు.

## బూతులు తిట్టాడనే కోపంతో వ్యక్తిని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 జనం సాక్షి:** బూతులు తిట్టాడనే కోపంతో ఓ వ్యక్తిని కర్రతో కొట్టి హత్య చేసిన కేసులో నిందితుడు బైరి సర్సాగౌడ్‌కు నిజామాబాద్ సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. దీంతోపాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ సెషన్స్ జడ్జి జీ.వి.ఎన్. భారత లక్ష్మి బుధవారం తీర్పు వెలువరించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్ మండలం కొత్తపేట మల్కాపూర్ గ్రామానికి చెందిన తాటిపాముల శివప్రసాద్ గౌడ్, బైరి సర్సాగౌడ్ మధ్య 2024 జూన్ 6న వివాదం జరిగింది. ఉదయం దైవదర్శనానికి వెళ్తున్న శివప్రసాద్ తనను దూషించాడనే కోపంతో సర్సాగౌడ్ సమీపంలోని కర్రతో అతని తలపై కొట్టి గాయపరిచాడు. అయినప్పటికీ ఆగ్రహం తగ్గక అదే రోజు మధ్యాహ్నం శివప్రసాద్ ఇంటికి వెళ్లి వెంట తెచ్చుకున్న కర్రతో తలపై, శరీరంలోని ఇతర భాగాలపై తీవ్రంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన శివప్రసాద్‌ను కుటుంబ సభ్యులు తొలుత ప్రగతి ఆసుపత్రికి, అనంతరం నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లిన ఆయనను వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకెళ్లగా, అక్కడ మృతి చెందాడు. దీంతో పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో భాగంగా 21 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసిన కోర్టు, 19 పత్రాలు, ఒక వస్తుగత సాక్ష్యాన్ని పరిశీలించింది. ప్రాసిక్యూషన్, డిఫెన్స్ వాదనలు విన్న అనంతరం సర్సాగౌడ్‌పై హత్య నేరం రుజువైనట్లు నిర్ధారించి జీవిత ఖైదు విధించింది. ఈ వివరాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి వెల్లడించారు.కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు జె. రామారావు, జి. మహేష్, ఎస్. సతీష్, ఎన్. సురేష్ కుమార్‌లతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి, బ్రీఫింగ్ ఆఫీసర్ సి.హెచ్. శ్రీనివాస్, కోర్టు లైజన్ అధికారి టి. గోవింద్, కోర్టు సీఎంఎస్, సీడీఓ సిబ్బందిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్ అభినందించారు.

## క్రికెట్‌లో నల్లగొండ అజయ్ చంద్ర సత్తా.. రాష్ట్రస్థాయికి ఎంపిక

**కమాన్‌పూర్, అక్టోబర్ 28, జనంసాక్షి** క్రీడా రంగంలో కమాన్‌పూర్ యువకుడు ప్రతిభ చాటాడు. మండల కేంద్రానికి చెందిన నల్లగొండ అజయ్ చంద్ర కరీంనగర్ జిల్లా జూనియర్ కళాశాల ఎస్‌జీఎఫ్ అండర్?19 బాలుర క్రికెట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తన ఆటతీరుతో ఆకట్టుకుని తదుపరి దశ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 3 వరకు నిర్వహించనున్న



రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో అజయ్ చంద్ర పాల్గొననున్నారు. జిల్లా స్థాయిలో సత్తా చాటిన ఆయన రాష్ట్రస్థాయిలోనూ రాణించి విజయాలు సాధించాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. అజయ్ చంద్ర రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై కోచ్ అబ్బుల్లా హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. రాబోయే పోటీల్లోనూ పట్టుదల, క్రమశిక్షణతో ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అజయ్ చంద్ర సాధించిన ఈ విజయం స్థానిక యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## సోమారం గ్రామంలో భూభారతి రీ సర్వే అవగాహన

**సైదాపూర్ అక్టోబర్ 28 (జనం సాక్షి)** జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు సైదాపూర్ మండలం సోమారం గ్రామ పంచాయతి ఆవరణలో బుధవారం సర్పంచ్ కందుల అనిత అంజి ఆధ్వర్యంలో భూభారతి రీ సర్వే అవగాహన సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ డి ఐ



హుజురాబాద్ డిఐ వెంకటరత్నం సర్పంచ్ కందుల అనిత అంజి మాట్లాడుతూ తెలంగాణ చేపట్టిన భూభారతి భూ సర్వే కు రైతులు అందరూ సహకరించాలని కోరారు రీ సర్వే వల్ల అనేక రకాల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎలాంటి వివాదాలు తావు లేకుండా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు ఇట్టి కార్యక్రమానికి రైతులందరూ సహకారం అంది వేసి వాళ్ల సమస్యలను పరిష్కారం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు సరిహద్దులు తగాదాలు పూర్తిగా తొలగిపోవడం డబుల్ రిజిస్ట్రేషన్ మోసాలకు అడ్డుకట్ట వేయడం అలాగే భూమి కొలతలు పూర్తయ్యాక అప్డేట్ చేసిన డిజిటల్ పత్రులను ఆన్లైన్లో పోర్టల్ లో చూసుకునే సదుపాయం సర్వే నిర్వహించే సమయంలో రైతులు గ్రామస్తులు స్వయంగా హాజరై లైసెన్స్ సర్వే సర్వేయర్లకు సహకరించాలని తమ భూములను రికార్డులను యాజమాన్య హక్కులను సరి చూసుకోగలరని వారు కోరారు ఈ కార్యక్రమంలో గణపతి, డి ఐ కరీంనగర్, వెంకటరత్నం డి ఐ హుజురాబాద్, పి. లక్ష్మణ్, నాయబ్ తహశీల్దార్ మనోజ్, మండల సర్వేయర్, , పి కుమార్ , మండల గిర్దావర్ వినోద్ కుమార్ పిఏసిఎస్ చైర్మన్ పంతంగి రవీందర్, సోమారం గ్రామ సర్పంచ్ శ్రీమతి కందుల అనిత, గర్రెపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ మాచమల్ల శ్రీకాంత్, వెన్కెపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి మునిపాల సునీత, సోమారం గర్రెపల్లి గ్రామల ఉపసర్పంచ్ లు శ్రీ సదానందం వీరేశం, జి పి ఓ శ్రీనివాస్ స్వప్న గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పట్టు వదలని విక్రమార్కుడు ఆ సర్పంచ్

- ఎట్టకేలకు,నీరుకుల్ల గ్రామంలో శాశ్వత ఐకేపీ కేంద్రం ఏర్పాటు
- సర్పంచ్ కృషి!!! ఎమ్మెల్యే చొరవ!!!
- అధికారుల సహకారంతో నిజమైన కల

**సుల్తానాబాద్,అక్టోబర్ 28(జనంసాక్షి) :**
పట్టు వదలని విక్రమార్కునిలా పనిచేసే తన సత్తా చూపించాడు ఆ సర్పంచ్.మండలంలోని నీరుకుల్ల గ్రామ ప్రజల, రైతుల సౌకర్యార్థం గ్రామంలో శాశ్వత ఐకేపీ కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, సంబంధిత పలువురు అధికారులతో మమేకమై,గతంలో నీరుకుల్ల గ్రామానికి ఐకెపి కేంద్రం లేకపోవడంతో, అహర్నిశలు కృషిచేసి ఎట్టకేలకు సాధించారు.గ్రామ సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ కృషితో, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక చొరవ, సహకారంతో అవసరమైన అన్ని అనుమతులు పొందడం ద్వారా ప్రభుత్వానికి చెందిన 4 ఎకరాల భూమిలో శాశ్వత ఐకేపీ కేంద్రం ఏర్పాటు చేసి భూమిని చదును చేయించారు.ఈ కేంద్రం ఏర్పాటు వల్ల గ్రామ రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరడంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు ఇతర సంబంధిత కార్యకలాపాలకు సౌకర్యవంతంగా ఉంటుందనీ సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం సాకారం కావడానికి ప్రత్యేక చొరవ తీసుకున్న



ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు, సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రక్రియలో తనకు అన్ని విధాలుగా సహకరించిన ఎంపీడీఓ దివ్యదర్శనరావుకు, తహసిల్దార్ బసిరుద్దీన్ కు,అటవీ శాఖ అధికారులకు, గ్రామ కార్యదర్శి సునీత సాగర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, గ్రామ అభివృద్ధికి సహకరిస్తూ తమకు అండగా నిలుస్తున్న గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ కంపల్లి సతీష్ కుమార్ రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు రైతులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ స్పష్టం చేశారు. కాగా ఐకెపి కేంద్రానికి శాశ్వత



పరిష్కారం చూపించిన సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ గ్రామ ప్రజలు పలువురు అభినందిస్తున్నారు.




## తెలంగాణ మైనారిటీ గురుకుల విభాగం రాష్ట్ర కార్యదర్శి గా డాక్టర్ ఓల్లాల శ్రీనివాస్

**సుల్తానాబాద్,అక్టోబర్ 28(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మైనారిటీ గురుకుల విభాగం రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఉపాధ్యాయునికి కీలక బాధ్యతలు లభించాయి.హైదరాబాద్‌లోని టి ఎస్ యు టీ ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అధ్యక్షతన, ఇతర రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ ఎన్నికల్లో డాక్టర్ ఓల్లాల శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన డాక్టర్ శ్రీనివాస్ ను పలువురు రాష్ట్ర నాయకులు,ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, టీ ఎం ఆర్ ఈ ఐ ఎస్ గతంలో పనిచేస్తున్న రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తూ, ప్రతి ఉద్యోగికి సంఘం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అలాగే టీఎస్ యుటిఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు,ఉపాధ్యాయుల సంక్షేమం,ఐక్యత,సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా కృషి చేస్థానని స్పష్టం చేశారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా పీఎం జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 28(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పీఎం పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా బుధవారం బాలురకు కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్,స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమరిశెట్టి తిరుపతి,ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్,పెద్దపల్లి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వేల్పుల సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ శోభారాణి,పేట రాష్ట్ర బాధ్యులు కొమురోజు శ్రీనివాస్,డాక్టర్ రవి సుల్తానాబాద్



జోనల్ కార్యదర్శి ప్రణయ్ జావేద్ కుమార్,తదితరులు హాజరయ్యారు. కిషోర్,విష్ణు,సంధ్య, శ్రీవాణి, సదయ్య,వెంకటేష్ దొడ్ల దేవేందర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని పోటీల నిర్వహణలో సహకరించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.



## రైల్వే స్టేషన్ ను సందర్శించిన ఆల్ఫోర్స్ విద్యార్థులు

సుల్తానాబాద్,అక్టోబర్ 28(జనంసాక్షి) :
విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక అవగాహన కల్పించాలని ఉద్దేశంతో విద్యార్థులను రైల్వే స్టేషన్ సందర్శనకు తీసుకెళ్లినట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు స్థానిక రైల్వే స్టేషన్ ను సందర్శించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను కేవలం చదువులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. అందులో భాగంగానే విద్యార్థులను రైల్వే స్టేషన్ సందర్శన కోసం తీసుకెళ్లడం జరిగిందన్నారు. రైళ్ల రాకపోకలు, ప్రయాణికులకు అందించే సేవలు, రైల్వే సిబ్బంది నిర్వహించే విధుల పట్ల అవగాహన పెంచామని తెలిపారు. ఇటువంటి విద్యా పర్యటనల ద్వారా విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. నిత్యజీవితంలో ఉపయోగపడే అంశాలపై అవగా అవగాహన పెరుగుతుందన్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా రైల్వే స్టేషన్ లోని వివిధ విభాగాలను పరిశీలిస్తూ, పలు విషయాలను తెలుసుకున్నారని విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడమే ఈ కార్యక్రమము ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్ ని నో ప్రభావం పై,మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్

సుల్తానాబాద్,అక్టోబర్ 28(జనంసాక్షి) :
పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క మండలంలోని సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పంచాయతీరాజ్ శాఖ జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులతో ఎలినోవా ప్రభావము తీసుకోవలసిన చర్యలపై హైదరాబాద్ సెర్ప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ తీసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాబోయే ఆరు మాసాలలో కరువు పరిస్థితులు ఎదుర్కొనడానికి అందరూ సిద్ధంగా ఉండాలని, ఉపాధి హామీ పనులను ఎక్కువ సంఖ్యలో గుర్తించి లేబర్ ఎక్కువ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అలాగే ప్రతి ఇంటికి ఇంకుడు గుంత జలసిరి కార్యక్రమాలపై గ్రామపంచాయతీ సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు.వివో భవనాలు గ్రామపంచాయతీ భవనాలు అవసరం ఉన్నచోట మంజూరు తీసుకొని త్వరగా పూర్తి



చేయాలని, పని పూర్తి చేసిన 15 రోజులలోగా చెల్లింపులు వస్తాయని తెలిపారు. మంత్రి తో పాటు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రిన్సిపల్ కార్యదర్శి పంచాయతీరాజ్ దాన కిషోర్ కమిషనర్ పంచాయతీరాజ్ దివ్య,పాల్గొన్నారు.సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయం నుండి ఎంపీడీవో, దివ్యదర్శనరావుమండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, వ్యవసాయ శాఖ అధికారి పంచాయతీరాజ్,గ్రామీణ నీటి సరఫరా,ఇరిగేషన్ శాఖల సహాయ ఇంజనీర్లు,వెటర్నరీ డాక్టర్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# పట్టాదారుతో పనిలేకుండానే రిజిస్ట్రేషన్!

- భూ రికార్డుల్లో అడ్డగోలు దందా
- పాస్ బుక్ లేకుండానే చేతులు మారిన ఎకరాలు
- తహసిల్దార్ ఆఫీసులో కనిపించని మ్యుటేషన్ ఫైల్స్
- న్యాయం కోసం కార్యాలయం చుట్టూ బాధితుల ప్రదక్షిణలు
- చోద్యం చూస్తున్న అధికారులు



**వేములవాడ రూరల్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** భూముల రిజిస్ట్రేషన్లలో పట్టాదారు, పాస్ బుక్ కీలకం. పట్టాదారు సమ్మతి తో పాటు అన్ని అధికారిక పత్రాలు ఉంటే తప్ప ఈ ప్రక్రియ అసాధ్యమనేది అందరికీ తెలిసిన విషయం.. అయితే అవేవీ లేకున్నా ఒకరి భూములను మరొకరికి కట్టబెడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది రెవెన్యూ అధికార యంత్రాంగం. ఈ అక్రమ వ్యవహారం వెనుక అడ్డగోలుగా అమ్యామ్యాలు అందడమో.. మరేదైనా ప్రయోజనం ఉందో తెలియదు కానీ.. బాధితులు మాత్రం భూములు కోల్పోయి లబోదిబోమనే పరిస్థితి వస్తోంది. తమ భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిందని బాధితులు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, పాత పత్రాలతో తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోతోంది. ఒకరి భూమి మరొకరి పేరున మ్యుటేషన్ చేయగా, దానికి సంబంధించిన దరఖాస్తు, తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులు కనిపించడం లేదని అధికారులు చెబుతుండడంతో విస్తు పోవడం బాధితుల వంతవుతున్నది. బాధితులు పక్కా ఆధారాలు, సరైన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ సమర్పించినా, అధికారులు మాత్రం ఎంక్వైరీ పేరుతో కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వారికే వంతపాడుతూ బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలూ ఉన్నాయి. ప్రభుత్వాలు భూ వ్యవహారాలు పారదర్శకంగా, పకడ్బందీగా సాగే ఉద్దేశంతో ధరణి, భూభారతి అని ఎన్ని వ్యవస్థలు ఏర్పాటు చేసినా క్షేత్రస్థాయిలో అధికారుల తీరు మారనంత వరకు సామాన్య రైతుల సమస్యలు పరిష్కారం కావని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో పారదర్శకత వస్తేనే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని వారు అభిప్రాయ పడుతున్నారు.

**బాధితుల డిమాండ్స్..**

పట్టాదారు పాస్ బుక్, ఆధార్ ధృవీకరణ లేకుండా జరిగిన రిజిస్ట్రేషన్లపై విచారణ జరపాలని, తహసిల్దార్ కార్యాలయంలో మాయమైన మ్యుటేషన్ రికార్డులపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. తమ వద్ద ఉన్న ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఆధారంగా వెంటనే న్యాయం చేయాలని కోరుతున్నారు.



## వేములవాడలో మధ్యాహ్న భోజన కార్మికుల ర్యాలీ

వేములవాడ (జనంసాక్షి):మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో వేములవాడలో ర్యాలీ నిర్వహించారు. కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు వేములవాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కదారి రాములు,, మీసం లక్ష్మణ్ ,లక్ష్మి, మర్రి లక్ష్మీ, సత్తవ్వ ,నరసయ్య, రాజయ్య, రాములు, విజయ, మంజుల, పోచయ్య,తదితరులు ఉన్నారు.

## భీమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 1.38 కోట్లు

**వేములవాడ(జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోని హుండీల లెక్కింపు నిర్వహించారు. గత 40 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ. 1,38,24,600 నగదు ఆదాయం లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.నగదుతో పాటు కానుకల రూపంలో:మిశ్రమ బంగారం: 66 గ్రాముల 200 మిల్లీగ్రాములు,మిశ్రమ వెండి: 5 కిలోల 550 గ్రాములులభించినట్లు వెల్లడించారు.ఈ హుండీల లెక్కింపు ప్రక్రియను ఆలయ ఈవో రమాదేవి , కరీంనగర్ దేవాదాయ శాఖ ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఆలయ డీఈవో నవీన్ కుమార్, పి ఆర్ ఓ పెరిక శ్రీనివాస్ దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, పోలీసులు, శివరామకృష్ణ భజన మండలి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 28, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తిమ్మాపూర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తిమ్మాపూర్, గొల్లపల్లి, కేంద్రాలను సంఘ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి, ఏఎంసి చైర్మన్ మేడిపల్లి దేవానందంగార్ల చేతుల మీదుగా ప్రారంబోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో ధాన్యం అమ్మి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర గ్రేడ్ -ఏ కు 2461రూ॥, గ్రేడ్-బి కు 2441 రూ॥ పొందాలని, సన్నరకాలు 500 వందల బోనస్ కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు పెంజర్ల నారయాణ, అందే గంగవ్వ, గుర్రాల సత్తిరెడ్డి, రానావేణి లక్ష్మణ్, ఏఎంసి వైస్ చైర్మన్ నంది కిషన్, నాయకులు షేక్ గౌస్, దొమ్మాటి నర్సయ్య, చేపూరి రాజేశం, తిమ్మాపూర్ సర్పంచ్ అందె సుభాష్, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్, ఏఎంసి డైరెక్టర్లు, జిల్లా నాయకులు, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్కే సాహేబ్, బండారి బాల్‌రెడ్డి, ఇతర నాయకులు, సంఘ సెక్రటరీ కొండ శశివర్ధన్‌గౌడ్, సెంటర్ ఇంచార్జ్జిలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మవతి



**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 28, (జనంసాక్షి) :** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి చేతుల మీదుగా యూనిఫాంలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫాంలు, బెల్టులు వంటి సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి, క్రమశిక్షణను అలవర్చుకొని, మంచి ఉత్తీర్ణత సాధించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుమలు రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, నిఖిలతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్

**వేములవాడ (జనంసాక్షి):**
బాలలపై లైంగిక వేధింపులను అరికట్టడంతో పాటు, బాలల హక్కులు, రక్షణపై వేములవాడ పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా పోక్సో చట్టంపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి అజయ్ కుమార్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పోక్సో చట్టం బాలలకు రక్షణ కల్పించేందుకు రూపొందించబడిందని, బాలలపై వేధింపులు జరిగినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల భద్రత, హక్కుల పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ బాలల భద్రతకు పోలీసు శాఖ ప్రాధాన్యత ఇస్తుందని, బాలలపై వేధింపులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైనప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండటంతో పాటు, తమకు ఎదురయ్యే సమస్యలను నమ్మకమైన పెద్దలతో పంచుకోవాలని, బాలల రక్షణలో పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని తెలిపారు. అనంతరం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్ మాట్లాడుతూ బాలల హక్కులు, భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, ఇలాంటి న్యాయ అవగాహన కార్యక్రమాలు బాలల్లో ధైర్యాన్ని, చట్టాలపై అవగాహనను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ కోర్టు ఏపీపి, ఏజిపి అవధూత రజనీకాంత్, బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు గొంటి శంకర్, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్, మహిళా ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, జూనియర్ ఈసీ మెంబర్లు నాయిమా నాసారి, వడ్లకొండ శ్రీకాంత్



న్యాయవాదులు కుంట శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్, బీమా మహేష్ బాబు, నాగేంద్ర, గంప మహేష్, అర్బన్ ఎంఈఓ సదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బన్నాజీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిఆర్పి ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.